

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

మంగళవారం 04, సెప్టెంబర్ 2022 16 పేజీలు




వరంగల్ జిల్లా కేంద్రంలో..

వివరాలు లోపలి పేజీల్లో

పూడమి తల్లికి పూలమాల
అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు
మహిళలతో నిండిన మైదానాలు
పండుగ కోసం ప్రత్యేక ఏర్పాట్లు



# వెళ్లి రావమ్మా.. మళ్లీ రావమ్మా..



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించిన మహిళాలోకం సద్దుల బతుకమ్మ రోజు సోమవారం కావటంతో పెద్ద ఎత్తున పూలను పేర్చి సంబరాలు జరుపుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను సాయంత్రం బ్యాండు మేళాలతో ఒకచోటికి చేర్చి ఆటపాటలతో అలరించారు. రోజంతా ఉపవాసంతో పూలను పేర్చి సద్దుల బతుకమ్మను గంగమ్మ చెంతకు తరలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



### త్వరలోనే కలెక్టర్ నూతన కార్యాలయం

# ప్రారంభిస్తాం

**నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి సత్యవతి**

మహబూబాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త

సకల జనులు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన జిల్లాగా మహబూబాబాద్‌ను ప్రకటించిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం చేసుకోవటం జరుగుతుందని, త్వరలోనే సీఎం కేసీఆర్ జిల్లా కేంద్రంలో 53 కోట్లతో నిర్మించిన జిల్లా నూతన కలెక్టరేట్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్మాణమవుతున్న కలెక్టరేట్ భవనాన్ని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, కలెక్టర్ కె. శశాంకతో కలిసి మంత్రి పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి గిరిజనులకు 6 శాతం నుండి 10 శాతం రిజర్వేషన్లు పెంచడం శుభపరిణామమని, వైద్య కళాశాలకు కేంద్రం అనుమతినిచ్చిందని, 150 సీట్లు రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తనేశ్వర్, సుబ్బారావు, సన్యాసయ్య, సూర్యనారాయణ, కొమురయ్య, నాగభవాని, తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే

**- ఎంపీ మాలోత్ కవిత**

మరిపెడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దేనని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను,

2లో...



### ఆంధ్రా పాలనలో కనుమరుగైన..

# తెలంగాణ సంస్కృతి

తొర్రూరు, అక్టోబర్ 03, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని పంచాయతీ రాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో పెద్ద చెరువు వద్ద ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ వేడుకలలో పాల్గొని ఆయన మాట్లాడుతూ

- స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి పండుగలకు ప్రాధాన్యత
- బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



2లో...

### దేశస్థాయిలో జిల్లాకు

# 20వ స్థానం

మహబూబాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:

స్వచ్ఛ సర్వేక్షన్‌లో మహబూబాబాద్ జిల్లా దేశస్థాయిలో 20వ స్థానం సాధించిందని జిల్లా కలెక్టర్ కె. శశాంక సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గతంలో 349వ స్థానంలో ఉన్న జిల్లా 2020-21 విద్యా సంవత్సరానికి 20వ స్థానం పొందిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, జెడ్పీ చైర్ పర్సన్, జెడ్పీటీసీలు, ఎంపీపిలు, ఎంపీటీసీలు, సర్పంచుల సహకారం, అదనపు కలెక్టర్ల పర్యవేక్షణలో జిల్లా వివిధ శాఖల అధికారుల కృషి ఫలితంగా స్వచ్ఛ సర్వేక్షన్‌లో విజయం సాధించడం జరిగిందని తెలిపారు.

# సద్దుల బతుకమ్మ దృశ్య మాలిక






















## ఆంధ్ర పాలనలో కనుమరుగైన తెలంగాణ సంస్కృతి

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆడపడుచులకు బతుకమ్మ చీరలు ఇచ్చి గౌరవం దక్కించారన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటుచేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. అదేవిధంగా దసరా వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, ఆర్డీవో రమేష్, తహశీల్దార్ రాఘవరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుమర్తి శాంతా సీతారాములు, మున్సిపల్ కమీషనర్ గుండె బాబు, నాయకులు, కౌన్సిలర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కళ నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే

(మొదటి పేజీ తరువాయి..)

మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్లలో హైమాస్టు లైట్లు, కూరగాయల మోడల్ మర్కెట్, బతుకమ్మ ఘాట్, ఎస్సీ కాలనీలో ఓపెన్ జిమ్‌లను ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరిపెడ గ్రామ పంచాయితీ నుండి మున్సిపాలిటీగా అన్ని మౌళిక వసతులతో దినదినాభివృద్ధి చెందిందన్నారు. రానున్న రోజుల్లో మరింతగా మార్పు చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, ఎంపీపి గుగులోతు అరుణా రాంబాబు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపి గాదె అశోక్ రెడ్డి, తహశీల్ధార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో ధన్‌సింగ్, మునిసిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ డీఈ, ఏఈ, ఈఈ, నాయకులు డిఎస్ రవిచంద్ర, కాలునాయక్, శ్రీనివాస్, రఘు, సత్యనారాయణ రెడ్డి, అచ్యుతరావు, మహేందర్ రెడ్డి, వెంకన్న నాగేశ్వరరావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో దెబ్బతిన్న పంటలు

### న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు వినతి

చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త



నకిలీ విత్తనాలతో వరి పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయిన సంఘటన మండలంలో సోమవారం నెలకొంది. బాదిత రైతుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎల్లాయిగూడెం, పదహారు చింతల్‌తండా, చెరువుకొమ్ముతండా, బోడమాణిక్యంతండా గ్రామాలకు చెందిన పలువురు రైతులు వరంగల్ స్టేషన్‌రోడ్డులోని శ్రీగణపతి, సీతారామ, న్యూకపిల్ సీడ్స్ షాపుల్లో రాజాగోల్డ్ వరి విత్తనాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఏపుగా వచ్చిన వరిపంట చివరికి పొట్టదశకు రాలేదన్నారు. కల్తీ విత్తనాల మూలంగా పంపటలు దెబ్బతిన్నాయన్నారు. ఈ మేరకు బాదిత రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని తమకు జరిగిన మోసంపై గోడును వెల్లదీసుకున్నారు. నకిలీ విత్తనాలతో నష్టపోయినందున దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలంటూ వేడుకున్నారు.

**పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు....**

కాగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబందిత వ్యవసాయాధికారులు వెంటనే ఆయా గ్రామాలకు చేరుకున్నారు. నర్సంపేట వ్యవసాయ న్యాయ సంచాలకులు అవినాష్‌వర్మ మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్‌లు స్థానిక రైతులతో కలిసి వరిపంటలను పరిశీలించారు. రైతులతో ఇచ్చిన పలు వివరాలను సేకరించారు. దినిపై సంబందిత వ్యవసాయ అధికారులు, జిల్లా అధికారులు పంటలను పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. వీరి వెంట ఎఇవో రఘు, స్థానిక రైతులు మోహన్, రవి, రమేష్, వెంకన్న కేశవులు తదితరులు ఉన్నారు.

# సీఎం కేసీఆర్ హయాంలోనే పండుగలకు గుర్తింపు

## - మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు





**పాలకుర్తి , అక్టోబరు 3, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే పండుగలకు ప్రత్యేక గుర్తింపు వచి ్చందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం సద్దులబతుకమ్మ సంబరాల్లో భాగంగా మండలంలోని పాలకుర్తి, దర్దెపల్లి, గూడూరు గ్రామాలలో బతుకమ్మ ఉత్స వాల్లో పాల్గొని మంత్రి దయాకర్‌రావు ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే అన్ని పండుగలకు గుర్తింపు వచ్చిందని ఆయన అన్నారు. బతుకమ్మ సంబరాలు మహిళలు గత తొమ్మిదిరోజులుగా ఘనంగా నిర్వహించుకున్నారని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీ చేశారని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణ లోనే అమలు అవుతు న్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాస రావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి. మదార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సర్పంచ్‌లు వి.యాకాంతరావు, ఇమ్మడి ప్రకాష్, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు నాయకులు మహిళలు భారీసంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించు కున్నారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# నేరాలు-దారుణాలు

## పెద్దపెండ్యాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ

### -పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు

*ధర్మసాగర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



మండలం లోని పెద్దపెండ్యాల గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పెద్దఎత్తున మహిళలు బతుకమ్మలతో వచ్చారు. బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక సర్పంచ్ ఆకారపు అన్నమ్మ లక్ష్మీనారాయణ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మ కవిత రెడ్డి, ఎంపీటీసీ నాగయ్య, ఉపసర్పంచ్ శివాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# వెళ్లి రావమ్మా, మళ్లీ రావమ్మా

**పూడమి తల్లికి పూలమాల**

**తీరొక్క పూలపండుగే 'బతుకమ్మ'**

**పూలతో కొలిచే పూల పండుగే 'బతుకమ్మ'**

**గౌరీదేవిని కొలిచే పండుగ బతుకమ్మ**

**తెలంగాణ ప్రజల పండుగ బతుకమ్మ**

**ఎంగిలిపూలతో మొదలు,సద్దులతో ముగింపు**

**9రోజలుపాటు మహిళల సందడిపండుగే బతుకమ్మ**

*నెల్లికుదురు,అక్టోబర్ 3,ప్రభాతవార్త*



తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ.బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రంలో అశ్వీయుజ మాసశుద్ధపాఢ్యమి నుండి తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు.బతుకమ్మ పండుగను గౌరీ పండుగ లేదా సద్దుల బతుకమ్మ పండుగగా పిలుస్తారు.తెలంగాణ ప్రతే ్యకరాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ తెలంగాణ ప్రజల రాష్ట్ర పండుగా అత్యంత వైభోవంగా ప్రజలు నిర్వహించుకుంటున్నారు.బతుకమ్మ పండుగ విశిష్టత : సెపెంబర్,అక్టోబర్ నెలలు తెలంగాణ ప్రజలకు పండుగ నెలలు.ఈ నెలల్లో రెండు పెద్దపండుగలు జరుపుకోవడం జరుగుతుంది.అందులో ఒక్కటి బతకమ్మ,మరోక్కటి విజయదశమి.పండుగ సంబురాలను పురష్కరి ంచుకుని కుటుంబంలో కోలహలాలు,కలయికలతో నిండిపోతుంది.బతుకమ్మ పండుగ ప్రత్యేకలోకి వస్తే రంగురంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి ఆలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లతో వలయాకారంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతారు.బొడ్డెమ్మతో మొదలై ఎంగిలిపువ్వ బతుకమ్మ,సద్దుల బతుకమ్మ ఇలా దేనికదే ప్రత్యేకం.తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను చెరువులో,నీటి ప్రవాహాల్లో నిమజ ్జనం చేస్తారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అనిసాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్టసుఖాలు,ప్రేమ,స్నేహం,బంధుత్వం,ఆప్యాయత,భక్తి,భయంలు కలగలిసినట్లు పాటలో కొనసాగుతుంది.తెలంగాణ రాష్ట్ర వచ్చాక బతుకమ్మ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది.ఈ పండుగ వర్షాకాలపు చివరలో శీతాకాలపు తొలిరోజులో ్ల వస్తుంది.అప్పటికే చెరువులన్నీ నీటితో నిండి జలకళ ఉంటిపడుతుంది.రకరకాల పూలు రంగురంగుల పూలు ఆరుబైట పూసిన గునుగు పూలు,తంగేడు పూలు,బంతి,చామంతి,నందివర్ధనం పువ్వులు పూయడానికి ఇదే మంచిసమయం.ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు.

**తొమ్మిది రోజులు పండుగ సంబురాలు :**

తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు ఓ రకమైన నైవేద ్యం సమర్పిస్తారు.మొదటి ఎనమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువతీయువకులు పాల్గొంటారు.చివరిరోజు సద్దుల బతుకమ్మగా పిలుస్తారు.

1) ఎంగిలిపూల బతుకమ్మ : మహా ఆమవాస్యరోజు మొదటిరోజు బతుకమ ్మ వేడుక మొదలౌతుంది.తెలంగాణలో దీన్ని పెత్రామాస అంటారు.నువ్వులు,బియ్యం పిండి నూకలు కలిని నైవేద్యం తయారు చేస్తారు.

2) ఆటుకుల బతుకమ్మ : ఆశ్వయిజ శుద్దపాడ్యమిన అటుకుల బతుకమ్మ ఆడుతారు.సప్పిడిపప్పు,బెల్లం అటుకులతో నైవేద్యం తయారుచేసి అమ్మవారికి సమర్పిస్తారు.

3) ముద్దపప్పు బతుకమ్మ : మద్దుపప్పు,పాలు,బెల్లంంతో నైవేద్యం తయారుచేసి సమర్పిస్తారు.

4) నానే బియ్యం బతుకమ్మ : నానేసిన బియ్యం,పాలు,బెల్లం కలిని నైవేద్యం తయారు చేస్తారు.

5) అట్ల బతుకమ్మ : ఆట్లు లేదా దోశను నైవేద్యంగా సమర్పిస్తారు.

6) అలిగిన బతుకమ్మ : ఈ రోజు ఆశ్వీజ పంచమి,అందువలన నైవేద్యాలేమి సమర్పించరు.

7) వేపకాయల బతుకమ్మ : బియ్యం పండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు.

8)వెన్నముద్దల బతుకమ్మ : నువ్వులు,వెన్న,బెల్లం కలిపి నైవేద ్యంగా సమర్పిస్తారు.

9)సద్దుల బతుకమ్మ : అశ్వయిజ అష్టమినాడు ఐదు రకాల నైవేద్యాలు సమర్పిస్తారు.





బతుకమ్మ పండుగలో ప్రపంచంలో ఎక్కడలేని విదంగా రంగురంగు పూలతో చేసుకునే పూల పండుగ.ప్రకృతితో మమేకమై అరాధించే పండుగ బతుకమ్మ.చిన్నా,పెద్ద,ధనిక అనే భేధామిప్రాయాలు లేకుండ గౌరమ్మను తన్మయత్వంతో ఆరాధించే పండుగ.ఈ పండుగకు 9రోజుల పాటు ప్రత్యేక పూలతో అలంకరించి బతకుమ్మను పేరుస్తారు.బతుకమ్మలో ఉపయోగించే పూలకు ప్రత్యేకతలు ఉన్నాయి.వాటి గురి ంచి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

తంగేడు : బతుకమ్మను పేర్చడం అంటే ముందుగా గుర్తుకు వచ్చే పువ్వులు తంగేడు పువ్వులు.ఇది ఒక్క ఔషద మొక్క.బంజరు భూముల్లో చిట్టడవుల్లో పెరుగుతుంది.పువ్వులు బంగారు రంగులో ఉండి ఎ గుత్తులు గుత్తులుగా ఉన్న తంగేడు పువ్వులు చూపరులను ఆకట్టుకోగా బతుకమ్మకు తంగేడు పువ్వుకు అధిక ప్రాధాన్యత ఉంది.

తామర పువ్వు : బతుకమ్మ పండుగ వచ్చిదంటే చెరువల్లో ఉన్నటువంటి తామరపువ్వులను తెచ్చి బతుకమ్మలను పేర్చడానికి ఉపయోగిస్తారు.తామరపువ్వు అందానికి,స్వచ్ఛతకు ప్రతీక,దీన్ని సుగంధ ద్రవ్యాల తయారీకి దివ్వమైన ఔషదంగా వినియోగిస్తారు.

గునుగు పూలు : గునుగుపూలు,తంగేడు,చేమంతి,నందివర్ధనం పూలను ఉపయోగించి బతుకమ్మ తయారుచేయడంలో ఉపయోగిస్తారు.గునుగుపూలు తెల్లగా ఉండటం వలన వాటిని ఏరంగు పూలు కావాలో అరంగులో ముంచి ఇష్టమైన రంగుగల గునుగుపూలుగా తయారుచేసుకుని బతుకమ్మను వివిద రంగుల్లో అలంకరించడానికి ఈ పూలు ఎంతగానో తొడ్పడుతాయి.

గుమ్మడిపూలు : గుమ్మడి పూలు పసుపుపచ్చ రంగును పోలిఉండి వెడెల్పుగా పుష్పాలు ఉండటంతో దీనిని బతుకమ్మలో పేర్చడానికి ఇష్టపడుతారు.

తామెరపువ్వులు : తామరపువ్వుల మొక్కల ఆకులు గుం డ్రంగా వెడెల్పుగా ఉండటంతో బతుకమ్మ పేర్చడానికి బెస్‌గా ఉపయెగిస్తారు.తామరపువ్వు ఆకుల పైబాగం నీటిలో తడవకపోవడం విశేషం.తామర వువ్వులు అందంగా ఉండటంతో వీటిని చెరువుల్లోని తీసుకొచ్చి బతకుమ్మను పేర్చడంలో ఉపయోగిస్తారు.

బంతిపూలు : బంతిపూలను బతుకమ్మను పేర్చుతున్నప్పుడు మద్యమద్యలో నింపడానికి ఉపయోగిసూ ,బతుకమ్మ గుండ్రంగా అంద ంగా తయారు చేయడానికి ఉపయోగిస్తారు.బంతిపూలను సకల కార్యక్రమాల్లో ఉపయోగిస్తారు.

బంతిపూలు : బంతిపూలను బతుకమ్మను పేర్చుతున్నప్పుడు మద్యమద్యలో నింపడానికి ఉపయోగిసూ ,బతుకమ్మ గుండ్రంగా అంద ంగా తయారు చేయడానికి ఉపయోగిస్తారు.బంతిపూలను సకల కార్యక్రమాల్లో ఉపయోగిస్తారు. బొడ్డుమల్లె : బొడ్డుమల్లె పూలు తెల్లగా ఉండి పోడవుగా





ఉండటంతో బతుకమ్మలో పేర్చడానికి అనువైనవిగా భావించి బొడ్డుమల్లెలతోపాటు నంది వర్ధనం ఇలా అనేక రంగురంగులున్న పుష్పాలను సేకరించి ప్రత్యేకమైన భక్తి భావంతో బతకమ్మ పేర్చి మద్యలో పసుపుతో చేసిన గౌరమ్మ ఉంచి మహిళలు వివిద రకాల పాటలు,కోలాటాలతో బతుకమ్మను కొలిచి నీటిలో నిమజ్జనం చేస్తారు.బతుకమ ్మ పండుగలో మహిళలు పాడే పాటల్లో ప్రజాధరణ పొందినవి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలోబంగారు బతుకమ్మ ఉయ్యాలోనానోము పండింది ఉయ్యాలో నీనొము పండిందా ఉయ్యాలో మావారు వచ్చారు ఉయ్యాలోమీవారు వచ్చారా ఉయ్యాలో.....ఒకోక్క పువే ్వసి చందమామఒక్కజాము ఆయే చందమావ రెండేసి పువ్వేసి చందమామ రెండు జాములయే చందమామ....బొడ్డెమ్మ బొడ్డెమ్మ- బిడ్డలెందరే బావిలో పడ్డవారికి -వారిద్దరమ్మచెర్లబడ్డవికి -చేరిద్దరమ్మ కంట్లపడ్డవారుకి-కోరుద్దరమ్మనిద్రపో బతుకమ్మ- నిద్రపోవమ్మ.... ఇలా మహిళలు పాటులు పాడుకుంటూ తిరిగి ఇండ్లకు బయల్దేరుతారు.ఇలా బతుకమ్మ సందడితో తెలంగాణ పల్లెలో నూతన వుత్సా హాం వెల్లివిరుస్తుంది.తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఈ బతుకమ్మ పండుగ దేశ,విదేశాల్లో ఉన్న తెలుగువారు సైతం బతుకమ్మ పండుగను అంగరంగవైభోవంగా జరుపుకోవడానికి ప్రాముఖ్యత ఇస్తారు.

# పరకాల వార్త

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయపర్తి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



రాయపర్తి మండలం బురహాన్‌పల్లి గ్రామంలో ఇటీవల అనానారోగ్యంతో మృతిచెందిన బాలగాని వెంకటయ్య కుటుంబ సభ్యులకు కౌడిన్య యువజన సంఘం ఆర్థిక సహాయం అందించింది. సోమవారం మృతుడి కుమారుడు రాజు, రవిను కలిసి 20వేల రూపాయలను కుటుంబానికి అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌడిన్య యువజన సంఘం అధ్యక్షులు బండ్లగూడెం బాలరాజు, గడ్డం అజయ్, ముప్పిడి నరేష్, బొమ్మగాని సూరి, బొమ్మగాని కోటేశ్వర్, ముంజల సంతోషన, ముంజల అశోక్, బాలగాని వెంకటేష్, దొమ్మటి అశోక్, నాలం వేణు, సాయి తిరుపతిలు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

రాయపర్తి, అక్టోబర్ 03, ప్రభాతవార్త



మండలంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మండల కేంద్రంలోని కొత్తరాయపర్తి కాలనిలోని మారమ్మ చెరువు వద్ద మహిళలు అధిక సంఖ్యలోపాల్గొని బతుకమ్మ పండుగను ఆటపాటలతో కోలాటాలతో ఘనంగా జరుపుకోవడం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.

## మానవత్వం చాటుకున్న తహసీల్దారు

### వీఆర్ఏలకు బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణి

పరకాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త

గత 71 రోజుల నుండి వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు రెండు నెలల నుండి జీతాలు లేక ఇంట్లో పూట గడవడానికి కష్టంగా మారిన విషయం తెలుసుకున్న పరకాల తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి మానవత్వంతో వీఆర్ఏలకు బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల నుండి వీఆర్ఏలు చేస్తున్న సమ్మెలో భాగంగా తమ డిమాండ్లు నెరవేర్చేంత వరకు దీక్ష విరమించేది లేదంటూ మొండి వైఖరి మీద ఉన్న వీఆర్ఏలకు ఇంట్లో పూట గడవడం కష్టంగా ఉందని నా దృష్టికి రావడంతో వారికి నావంతుగా బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, డిటి, వీఆర్ఏలు సూర రాజు, స్వామి, చిన్న, రాజు, అశోక్, రాకేష్, రామకృష్ణ, సాంబయ్య, రవీందర్, అరుణాదేవి, శైలజా, విజేందర్, తిరుపతి, నర్సయ్య, తహసీల్దార్‌కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వీఆర్ఏలకు పలువురి ఆర్థిక సహాయం

పర్వతగిరి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



గత 71 రోజులుగా సమ్మె చేస్తున్న వీఆర్ఏలు జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున మండల తహసీల్దార్ హెచ్‌కోమి, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు గడ్డం బాబు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, మండలంలోని రేషన్‌లు డీలర్లు మానవ దృక్పథంతో మండలంలోని వీఆర్ఏలు 28మందికి ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం నూనె పప్పు ఇతర నిత్యావసరాల సరుకులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా అతి పెద్ద పండుగ అయిన దసరా, సద్దుల బతుకమ్మ జరుపుకోవాలని కోరారు. అలాగే వీఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలైన పే స్కేల్ పదోన్నతులు త్వరగా రావాలని కోరారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు జాక్ జిల్లా కో కన్వీనర్ దాసరి రాజు, మండల జాక్ చైర్మన్ పి.రమేష్, కో చైర్మన్ విజేందర్ మాట్లాడుతూ మానవత దృక్పథంతో దాదాపు 3 నెలలుగా జీతాలు లేకుండా సమ్మె చేస్తున్న మా వీఆర్ఏల యొక్క బాధలను గమనించి బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా వీఆర్ఏలందరికి పేస్కేల్ ఇచ్చి జీవో విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ సహాయకులు, రేషన్ డీలర్లు, అందరు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## బతుకమ్మ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఉషాదయాకర్‌రావు

రాయపర్తి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కొత్తరాయపర్తి కొత్తూరు గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నిర్మించిన బతుకమ్మ విగ్రహాన్ని మంత్రి సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మహిళా సాంస్కృతి సంప్రదాయాల సంతోషంగా పండుగ జరుపుకోవాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతి యేటా సద్దుల పండుగకు పెద్దన్నగా బతుకమ్మ చీరలతో పాటు పండుగను రంగరంగ వైభవంగా కీర్తిస్తున్నారని మంత్రి సతీమణి ఉషాయాకర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, స్థానిక సర్పంచ్‌లు గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రామ్‌చందర్, ఏపిఎం డైరెక్టర్ ఎండి. ఉస్మాన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూసమధు, మండల ఉపాధ్యక్షులు ఎండి.నహీం, రైతు నాయకులు బందెల బాలరాజ్, మల్యాల నరసింహమూర్తి, తౌడుశెట్టి రామారావు, ముద్రబోయిన సుధాకర్, చందురాము తదితరులు పాల్గొన్నారు.

## 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు వేగవంతం

### -ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

### - 100 పడకల ఆసుపత్రి ప్రజలందరికి ప్రయోజనకరం

పరకాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త



పరకాలలో నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరకాలలో వంద పడకల ఏరియా ఆసుపత్రిని నిర్మించడం వల్ల డివిజన్ ప్రలందరికి కూడా ఈ ఆసుపత్రి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు చూస్తే పరకాల పరిధిలో ఎక్కడైనా రోడ్డు ప్రమాధాలు జరిగినప్పుడు బాదితుల ప్రాణాలను కాపాడడానికి వరంంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి వస్తుందని, అయితే ఈ ఆసుపత్రి దూరంగా ఉండడంతో మార్గమధ్యలో క్షతగాత్రులు ఒక్కొక్క సారి ప్రాణాలు విడిచే బాధాకర సంఘటనలు కూడా జరుగుతున్నాయని అన్నారు. తాను 2018 ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనా వెంటనే ఈ ఏరియా ఆసుపత్రి మంజూరి రోసం ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కలిసి ఈ ఆసుపత్రిని మంజూరు చేయించడంతో పాటు రూ. 35 కోట్ల నిధులను మంజూరి చేసినట్లు తెలిపారు. పరకాల ప్రజలతో పాటుగా సరిహద్దు మండలాల ప్రజలు కూడా ఆసుపత్రి సేవలను ఉపయోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా రోగులకు అన్ని రకాల వైద్యానికి సంబంధించిన స్పెషలిస్టులు అత్యాధినికమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వఆసుపత్రులు వైద్యులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపలన చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, సమన్వయ కమిటీ సభ్యులు దగ్గు విజేందర్‌రావు, పావుశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, నాయకులు ఇంగిలి వీరేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సంబురంగా సద్దుల బతుకమ్మ

### -సందడిగా పూల వ్యాపారం

### - తీరొక్క పూలతో చక్కగా సద్దుల బతుకమ్మ

### -పూలతో అందంగా తీర్చిదిద్దిన ఆడపుచులు

### - ఆడిపాడి ఆనందంగా వీడ్కోలు పలికిన మహిళలు

### - అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు

పరకాల- ప్రభాతవార్త

రంగురంగుల పూలు... తీరొక్క పూలు...కోరుకున్న పూలు.. అందమైన పూలు... ఆనందాన్నిచ్చే పూలు ఆహ్లాదాన్ని నింపి పూలు ఎక్కడ చూసినా పూలవనం. ఎటుచూసినా సద్దుల సంబురం సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా పరకాల డివిజన్ పూలవనంగా మారింది. ఆడపడుచులు రకరకాల పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలతో సందడి చేశారు. రకరకాల పూలతో ఆందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక చోట చేర్చి ఆడిపాడి ఆనందంగా గడిపారు. చివరకు దగ్గర్లోని నీటి కొలనులో గనంగా నిమజ్జనం చేశారు. బతుకమ్మ బతుకమ్మ ఉయాలో అంటూ సాగు బతుకమ్మ సంబరాల్లో చివరి రోజు సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకర బతుకమ్మ పండుగ తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్ధాలుగా జరుపుకుంటున్నారు. ఎన్నో బతుకమ్మ కథలు ప్రచారంలో ఉన్నాయి. రకరకాల పూలను పేర్చి అందమైన బతుకమ్మను తయారు చేశారు. తెలంగాణ ఆడపడుచులు వేడుకగా జరుపుకునే బతుకమ్మ సంబరాలు సంబరంగా సాగాయి. సోమవారం సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగిసాయి. తొమ్మిది రోజులు బతుకమ్మ ఆటలు ఆడి నైవేధ్యాలు సమర్పించారు.

గ్రామాల్లో పూల పండుగ...

పూల పండుగతో పల్లె గ్రామాలు సందడిగా మారాయి. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాల అంటూ సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.

# పోయిరావమ్మా... బంగారు బతుకమ్మ

ఆడపడుచుల ఆటపాటలతో ముగిసిన పూలపండుగ

## గంగమ్మ ఒడిచేరిన సద్దుల బతుకమ్మ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

పుడమితల్లి పూలకించే విధంగా ప్రకృతిని పూజించే తెలంగాణ ఆడపడుచుల తొమ్మిది రోజుల బతుకమ్మ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆడపడుచుల ఆటపాట నృత్యాలతో ఘనంగా సోమవారం ముగిసింది. ఓరుగల్లు నగరంతో పాటు ఉమ్మడి జిల్లాలో ఊరువాడా పల్లె పట్టణమంతా నవరాత్రులు పూలజాతరతో అంగరంగా వైభవంగా పిల్లాపాపలు వృద్దులతో సహా మహిళలందరు బతుకమ్మ ఆట పాటలతో ఓరుగల్లు నగరంలోని ఆయా చెరువుల్లో పల్లెలోని చెరువుల్లో ఉన్న గంగమ్మ తల్లిలో బతుకమ్మలను సాగనంపుతూ పోయిరా తల్లి మల్లి యేడు రావమ్మ బంగారు బతుకమ్మ అని ఆడపడుచులు బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చారు. ఓరుగల్లు నగరంలోని వడ్డెపెల్లిచెరువు పద్మాక్షమ్మ గుట్టవద్ద గుండం చెరువు, ఉర్సుగుట్ట మైదానం ఖాజీపేట మడికొండలోని చెరువుల వద్ద నీటి కొలనుల వద్ద అధికారులు,



ప్రజాప్రతినిధులు ఏర్పాటు చేయడంతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మను ఆడి బతుకమ్మలకు వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నగర సీపీ తరుణ్‌జోషి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. జిల్లా యంత్రాంగం, రెవిన్యూ అధికారులు, పల్లెల్లో గ్రామ సర్పంచ్‌లు గ్రామపంచాయతి సిబ్బంది సద్దుల బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు చేశారు.

## పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా

శాయంపేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:



తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ.. ప్రపంచంలో ఎక్కడా మహిళలకంటు ప్రత్యేక పండుగ లేదు. కానీ తెలంగాణ అతివలకు బతుకమ్మ ఆ లోటును పూడ్చింది. తీరొక్కపువ్వును తీసుకొచ్చి అందంగా బతుకమ్మ పేర్చి ఆడపడుచులు ఆడిపాడే వేడుక ఇది. ఎంగిలిపూలతో మొదలయ్యే బతుకమ ్మ సంబురం తొమ్మిదోరోజు సద్దుల బతుకమ్మతో ముగస్తుంది. సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా నేలపై పూలసింగిడి విరసింది.శాయంపేట మండలకేంంద్రంలోని వివిధ గ్రామాల్లో పత్తిపాక, పెద్దకొడెపాక, గట్లకనిపర్తి, కొప్పుల, వసంతపూర్, మైలారం, గోవిందాపూర్, ప్రగతి సింగారం, నేరేడుపల్లి, గంగిరేనిగూడెం, సూర్యానాయక్ తండా, సింగారం, తహారాపూర్, సూరంపేట, హుస్సేన్‌పల్లి, రాజుపల్లె, కాట్రపల్లి, జోగంపల్లి, ఆరెపల్లి, నూర్జహాన్‌పల్లి, రాయకపల్లె గ్రామాల్లోని మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. ప్రధానకూడల్లు, ఆలయాల్లోబతుకమ్మలను ఒకచోట చేర్చి ఆడపడుచులు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాటుచేసిన శాయంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో చెరువు, దగ్గరలోని నీటితొట్టిల్లో నిమజ్జనం చేశారు. ఇతర ప్రాంతాలనుంచి తమ తల్లిగారి ఇంటికి వచ్చిన ఆడపడుచులు తమ పిల్లాపాపలతో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

***సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ పండుగ:*** సర్పంచ్ కందగట్ల రవితెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. సోమవారం మండలంలోని గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండగ కార్యక్రమంలో సర్పంచ్ రవితోపాటు ఆయన సతీమణి పాల్గొని ఆడపడుచులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పజావాణి ద్వారా వచ్చిన సమస్యలను పరిష్కరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

అధికారులు ప్రజా వాణి ద్వారా వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజావాణి డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.శ్రీనివాస్‌కుమార్ అన్నారు. సోమవారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం ఏడు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ ప్రకాష్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచంలో పూలను ఆరాధించే సంస్కృతి ఒక్క తెలంగాణ కే ఉంది

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ



ప్రపంచంలో పూలను ఆరాధించే సంస్కృతి ఒక్క తెలంగాణకే ఉందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం దర్గా రోడ్డులోని బంధం చెరువు వద్ద దాదాపు రెండు లక్షల 30వేల రూపాయలతో నిర్మించిన బతుకమ్మ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచులు అందరు ఎలాంటి తారతమ్యాలు లేకుండా కలిసి మెలిసి ఆడుకునే పండుగ బతుకమ్మ అన్నారు. ఒకప్పుడు తెలంగాణ పరిమితమైన బతుకమ్మ పండుగ... నేడు విశ్వవ్యాప్తం కావడం గర్వంగా ఉందని వెల్లడించారు. తెలంగాణ పండుగల విశిష్టతను భావితరాలకు అందిస్తూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని పేర్కొన్నారు. ప్రజలందరు సంతోషకర వాతావరణంలో బతుకమ్మ, దసరా పండుగలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ ప్రావిణ్య, కూడా చైర్మన్ సంగంరెడ్డి, సుందర్‌రాజ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, స్థానిక కార్పొరేటర్, ఎనుగు మానస రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## శివానగర్‌లో బతుకమ్మ వేడుకలు

ఖిలావరంగల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 34వ డివిజన్‌లోని మెట్లబావి, స్థానిక రామాలయంలో బతుకమ్మ పండుగను మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య ఆడిపాడి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలకు స్థానిక కార్పోరేటర్ దిడ్డి కుమారస్వామి, హాజరై మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సభ్యులు శ్రీరామ్ రాజేష్, టిఆర్‌ఎస్‌లో డివిజన్ అధ్యక్షుడు పగడాల సతీష్ కలకొండ అభినష్; అక్షిత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## నాస్తికత్వంతోనే నైతిక సమాజం

నాస్తిక మహాసభల్లో వక్తలు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ



దోపిడి పాలన ఆశాస్త్రీయ విద్య, ప్రైవేటు విద్యతో మానవీయ విలువలు తగ్గి నానాటికి స్వార్ధ్యం పెరుగుతున్న ప్రస్తుత స్థితిలో నాస్తికత్వం, హేతువాదం, ప్రగతిశీల భావాలతోనే నైతిన సమాజం నిర్మితమవుతుందని ప్రముఖ వక్తలు అన్నారు. భారత నాస్తిక సమాజం స్థాపించి 50 యేండ్లు పూర్తి అయిన సందర్భంగా గత మూడు రోజులుగా హన్మకొండ జిల్లా కేంద్రం శుభమస్తు గార్డెన్‌లో బా.నా.స రాష్ట్ర అద్యక్షుడు బైరి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన నాస్తిక మహాసభలకు ప్రముఖ వ్యక్తులు హాజరై సందేశాన్నిచ్చారు. సామాజిక విశ్లేషకులు మల్లెపల్లి లక్ష్మయ్య, సాయిని నరేందర్, ఉస్మానియా యూనివర్సిటి ప్రొఫేసర్ ఖాసీం, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహిత డా.పసునూరి రవీందర్, విద్యావేత్త లచ్చయ్య, సీనియర్ హేతువాద నాయకులు పెనుమచ్చ సుబ్బారాజు, నాగార్జున యూనివర్సిటి ప్రొఫేసర్ చల్లపల్లి స్వరూపరాణి, ప్రజాకవి జయరాజ్, సమతా సైనికల్ దళ్ జాతీయ నాయకుడు దిగంబర కాంబ్లే, ఆవాల హరిబాబు, మొండెం సంతోష్‌కుమార్, మలయశ్రీ, బహుజన ధూంధాం రాష్ట్ర కన్వీనర్ మచ్చ దేవేందర్, ప్రముఖ వాగ్గేయకారుడు రెంజర్ల రాజేశ్, కవి అన్వర్, బహుజన నాయకులు బండి మొగిళి, బా.నా.స కర్ణాటక రాష్ట్ర కన్వీనర్ శ్రీరంగచారిలు పాల్గొని వారి సంతే శాలతో చైతన్యం కల్పించారు.

## బతుకమ్మ ఆట స్థలాన్ని పరిశీలించిన కాజీపేట ఏసీపీ శ్రీనివాస్

ఎల్కతుర్తి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో ఉన్న స్థలాన్ని బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరిశీలించడం కోసం మండల కేంద్రానికి వచ్చిన కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ స్థలాన్ని చూసి పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ అంబేద్కర్ వాదులతో నరకాసుర వధను జరుపుకునే వారితో మాట్లాడారు. జరగబోయే నరకాసుర వధను అంబేద్కర్ స్థలంలో చేయకూడదని అంబేద్కర్ వాసులు దాన్ని వ్యతిరేకిస్తున్న విషయాన్ని ఏసీపీ శ్రీనివాస్‌కు వివరించారు. స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్సై పరమేష్ స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడిడ, ఎంపీటీసీ కడారి రాజు సమీక్షలో అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న స్థలాన్ని పరిశీలించి నరకాసుర వధ ప్రభుత్వ కార్యక్రమమే అంబేద్కర్ కూడా రాజ్యాంగ నిర్మాతన ఆయన కూడా అందరివాడే అని యువజన నాయకులు యూత్ సభ్యుల ఏ పండగ అఇయన సక్రమంగా నిర్వహించుకోవాలని చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయకూడదని నరకాసుర వధ కోసం మూల స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరు అతిక్రమించినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈసీపీ శ్రీనివాస్, సీఐ శ్రీణివాస్ ఎస్సై పరమేష్ కానిస్టేబుళ్ల అంబేద్కర్ నాయకులు, చేరాలు ఆనంద్ రాజు, అల్లకొండ రాజు తదితరులున్నారు.

# నర్సంపేట వార్త

## దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



బిజెవైఎం యూత్‌నాయకుడు బొడిగె క్రాంతికుమార్ కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారిని దొంతి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆరెల్లి వేణు, బొడిగె అశోక్, దూపటి మల్లయ్య, పెండ్యాల బిక్షపతి, జయ్యారపు అఖిల్, సోనబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## రావణాసుర వధను నిషేదించాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



దసరా పండుగ రోజు చేపట్టే రావణాసుర వధను నిషేదించాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రావణ సురుడు గతంలో జంబుద్వీప మూలవాసుల రాజుగా వెలుగొందాడన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం సరికాదన్నారు. జంబూద్వీపం పేరుతో మనదేశంలో నేటికి చరిత్ర ఆనవాళ్లు ఉన్నాయన్నారు. కొంతమంది చరిత్రకారులు వక్రీకరించి రావణాసురుడిని రాక్షసుడిగా చేర్చారన్నారు రావణుడు మహిషాసురుడు, తాటకి, సూర్పణక వంటి చరిత్రలు అందరికి తెలిసినవే అన్నారు. 1600ల మంది గోపికలను తాకిన కృష్ణుడిని దేవుడిగా, సీతను ఏనాడు తాకని రావణుడిని మాత్రం చరిత్రలో చాలా హీనంగాచేశాడన్నారు. ఇలాంటిసంస్కృతిని పక్కన పెట్టాలన్నారు.

## నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలి

**దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధరల డబ్ల్యూఎఫ్‌టియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ యాక్షన్ డే పిలుపులో భాగంగా దేశ వ్యాప్తంగా అధిక ధరల వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బోళ్ల కొమురయ్య మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్య మానవుడిపై పెనుభారం మోపుతున్నారన్నారు. పెట్రోల్ డిజిల్ ధరలు పెంచి నిరుపేదలు కొనలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అక్కపెల్లి సుధాకర్, బొజ్జ సంపత్, రమేష్, పైడి, ఎండి.ముదాం, సాయెబ్, గొర్కటి రమేష్, నాగరాజు, నన్నెరవి, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వీఆర్ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏల నిరవదిక సమ్మె సోమవారం నాటికి 71వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 71 రోజుల నుండి వీఆర్ఏలు నిరవదిక సమ్మె చేస్తున్నా పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తునాన్నరన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే విధంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి రవీందర్, రాజు, గై నాగరాజు, కుమారస్వామి, సదానందం, శ్రీనివాస్, రమేష్, పాషా, రామ్‌రాజు, పైడయ్య, మురళి పాల్గొన్నారు.

## ఆర్ఎంపి మండల కమిటీ ఎన్నిక

**దుగ్గొండి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



ఆర్ఎంపి మండల కమిటీ అధ్యక్షుడిగా పుప్పాల శ్రీనివాస్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆర్ఎంపి సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులు పాలడుగుల సాంబయ్య కార్యదర్శి బోయిని శ్రీధర్, సహాయ కార్యదర్శి బోగి రఘుపతి, కోశాధికారి పాలడుగుల జీవన్, గౌరవ అధ్యక్షులుగా రడం సుధాకర్, కూచన రమేష్, ముఖ్య సలహాదారులుగా గోపగాని కిరణ్, ముద్రబోయిన రామ్‌రాజ్‌లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు బూర ప్రకాష్, గుండెబోయిన కుమారస్వామి, శ్రీరామోజు శ్రీనివాస్, పొగాకుల రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కమిటి నర్సంపేట నియోజకవర్గం ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు స్వామినాథన్, భరత్, చక్రపాణి, నరేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

## ప్లేకార్డులతో వీఆర్ఏల నిరసన



**చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో వీఆర్ఏలు సోమవారం ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. న్యాయపరమైన డిమాండ్లు మ్యుమంత్రి ఇచ్చిన హామీలను నెవరేర్చాలని వీఆర్ఏలు చేపడుతున్న నిరవదిక సమ్మె 71వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డివిజన్ జేఏసి చైర్మన్ శీలం రాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు పెద్ద ఎత్తున చేస్తుంటే వీఆర్ఏలు మాత్రం దీక్షలోనేఉండాల్సి వస్తుందన్నారు. వీఆర్ఏలంతా కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు వచ్చిందన్నారు. న్యాపరమైన డిమాండ్లు నెరవేర్చాందుకు ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాగా దసరా వేడుకల్లో ప్రభుత్వం స్పందించిన పక్షంలో ఈనెల 15న డిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసీ కో చైర్మన్ చాగంటి శివకోటి, కోరె శోభారాణి, గొల్లెపెల్లి రాజశేఖర్, రమేష్, జ్యోతి, స్రవంతి, కాంతయ్య, నర్సింహస్వామి, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావు ఆశయసాధనకు కృషి చేయాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



సహకార సంఘాలు ఏర్పాటు చేసి రైతుల కోసం తనవంతు సేవలందించిన అర్వనపల్లి వెంకటేశ్వరరావు ఆశయన సాధనకు కృషి చేయాలని పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పేర్కొన్నారు. మండలంలోని ముగ్ధంపురం గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాదిసహకారం సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరైన స్వర్గీయ అర్షనపల్లి వెంకటేశ్వరావు 13వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు చూపిన చొరవ మూలంగానే ఈ ప్రాంతంలో సహకార సంఘం ఏర్పడి రైతులుకు మేలు జరిగిందన్నారు. ఎలాంటి స్వార్థ్యం లేకుండా రైతుల కోసమే కృషి చేశాడన్నారు. మరో వైపు న్యాయవాదిగా ఉండి జిల్లాలోనే పేరుగడించి జూనియర్ న్యాయవాదులకు మార్గదర్శకుడిగా నిలిచాడన్నారు. ఆయన యొక్క చూపిన మార్గాన్ని ఎంచుకొని సహకార సంఘాన్ని భలోపేతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బనోతు పత్తినాయక్, వైస్‌ఎంపిపి కందికృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, నర్సంపేట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, సొసైటి మాజీ చైర్మన్ ఆర్.సాంబరెడ్డి, మాజీ డైరెక్టర్ కేతిరి జైపాల్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రాంరెడ్డి, మజ్జిగ రాంబాబు, జంగిలి రాజు, సొసైటి సీఈవో చిట్టె రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురాల్లో ఎమ్మెల్యే సతీమణి

**పరకాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త**



పరకాల పశువుల సంత మైదానంలో బతుకమ్మ పండుగ వేడుకలు ఆనందోత్సాహల మధ్య జరిగాయి. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని చాటి చెప్పే పండుగ బతుకమ్మ బతుకులు చల్లంగా ఉండాలని కోరుతూ ఆడపడుచులు, మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మగా పేర్చి సంబురాలు చేసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు మార్క ఉమాదేవి, శనిగరపు రజిని, పసుల లావణ్య, అధికార పార్టీకి చెందిన మహిళలు, నేతలు, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. చల్లా జ్యోతితో పాటు మహిళా ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ సంబురాల్లో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు గంట కళావతి, డా.లలితాదేవి, మహిళలు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేతో పోడు రైతులకు పట్టాలివ్వాలి

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

పోడు భూములకు సమగ్ర సర్వేతో రైతులకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం బూర్గంపహాడ్ మండలం పరిధిలో బుడ్డగూడెం గ్రామంలో పోడు రైతుల సమావేశం మీడియం పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోడు బూమి 1996 నుండి సాగు చేస్తున్న గిరిజనుల దగ్గర నుండి భూమి బలవంతంగా లాక్కుంటున్నారని, సెప్టెంబర్ 3న సిపిఎం పార్టీ రాష్ట్ర బృందం ఆధ్వర్యంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలంగాణ ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చి భూమికి తక్షణమే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. కావున ఈ సర్వే గిరిజనులకు అటవి హక్కుల చట్టం హక్కు పత్రాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకస జిల్లా కమిటీ సభ్యులు ఎన్.అప్పారావు, ఎం.శ్రీను, వెంకటేశ్వర్లు, తిరుపతిరావు, బొర్రా కృష్ణ, రాజు, మీడియం కృష్ణ, పాల్గొన్నారు.

# వృధాగపోతున్న భగీరథ నీళ్ళు

**-పైపులు పగలడంతో కలుషిత మవుతున్న నీరు**

**-మండలంలోని పలు గ్రామాలలో భగీరథ నీళ్ళు వృద్ధా అవుతున్న వైనం**

**-నాణ్యతలేని పైపులను కందకాల్లో వేసి పూడ్చిన వైనం**

**-పలు గ్రామాలలో గ్రామపంచాయతీ అందిస్తున్న నీరే తప్పా భగీరథ లేవు**

**-కోట్ల నిధులు మంజూరు చేస్తే .. ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు**

**-పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు**



*తాడ్వాయి, ప్రభాతవార్త :*
ఏజెన్సీ గ్రామాల ప్రజలకు త్రాగునీరు అందించుటకు దోహదపడే భగీరథ నీళ్ళు దుర్వినియోగమవుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యాన్ని అధికారులు తూట్లు పొడుస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి . తాడ్వాయి మండల పరిధిలోని ప్రతి గ్రామానికి నీరు సరఫరా చేయాలని లక్షలాదిరూపాయల వ్యయంతో పైపులు వేసి పనులు చేపట్టారు. నాణ్యత లేని పైపులను అదికారులు కాంట్రాక్టర్‌లకు ఇచ్చారని, దీంతో అవి పగిలి నీటి సరఫరా అవుతున్న సమయంలో లీకేజీ అవుతున్నాయి. ఆ ప్రదేశాలలో నీటి నిల్వ చేరి బురదమయం అవుతున్నాయి. అదేవిధంగా తాడ్వాయిలోని కాలేజీ వెనుక భాగంలో నిర్మించిన వాటర్‌ట్యాంకు క్రిందిభాగంలో పైపులు కాల్వలో వేశారు. మురికి నీరు నిల్వ చేరాయి. పైతాడ్వాయిలోని ట్రైర్లషాపువద్ద పైపులు పగిలి నీరు వృధా అవుతున్నాయి. భగీరథ పనులు ఇష్టారాజ్యం చేసి వదిలేశారనే విమర్శలు వస్తున్నాయి. తాడ్వాయిలో రెండు, మూడు ప్రదేశాలలో, కాటాపురంలోని ఎస్సీ కాలనీ, సబ్‌స్టేషన్ పక్కన గల కాలనీలో పైపులు పగిలి నీరంతా వృధా అవుతుందని కాలనీ ప్రజలు అంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకనే కాంట్రాక్టర్‌ల పనులు ఈ విధంగా చేయించారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఏ మాత్రం భగీరథ నీళ్ళ పనులను పట్టించుకోవడం లేదంటున్నారు. నీళ్ళ సరఫరా పనులవైపు కన్నెత్తిచూడకపోవడం విడ్డూరంగా ఉందని అంటున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తు న్నట్లు విమర్శలు వస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి నీరు వృధా కాకుండా చూడాలని కోరుతున్నారు. నీటి సరఫరా పనుల పేరుతో కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేస్తు న్నారు. విమర్శలు వస్తున్నాయి. ఇప్ప టికైనా పైపులైన్ పనులను మరమ్మ త్తులు చేసి ప్రజలకు త్రాగునీరు అందిచాల్సి న బాధ్యత అధికారులపై ఉందంటున్నారు.



## వెంకటాపూర్ మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ

**పక్కాగా ఏర్పాట్లు చేసిన సర్పంచులు**

**పర్యవేక్షించిన సర్పంచులు, కార్యదర్శులు**

*వెంకటాపూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆడుకునే బతుకమ్మ పండుగ సోమవారం సద్దుల బతుకమ్మను అత్యంత వేభవోపేతంగా జరుపుకున్నారు. వెంకటాపూర్ మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లు పక్కాగా చేసి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగుకుండా చూశారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి పర్యవేక్షించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచి, విశ్వవ్యాప్త ఖ్యాతిని ఆర్జించింది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడప డుచులు ఎందరో సంబరంగా జరుపుకునే ఈ వేడుక ప్రకృతిని ఆరాధిస్తూ, అనుబంధాలను గుర్తు చేస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెబుతుంది. బతుకమ్మ పండుగను అద్భుతమైన పూల ఉత్స వంగా ప్రకృతిని పూజించే పండుగా జరుపుకుంటారు. 9 రోజుల పాటు ఆడిపాడి అత్యంత భక్తి శ్రద్ధలతో గౌరీ దేవిని పూజించి అందరు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారు. సద్దుల బ్రతుకమ్మ రోజున తంగేడు, గునుగు, బంతి, చామంతి, కట్ల, మొళ్ల, సీత జడలు, రుద్రాక్షలు, మందారలు, పారిజాతం, కమలం, తామర, గన్నేరు తదితర పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామాల సమీపంలోని చెరువులు, కుంటలు, మోరంచల వద్ద ఏర్పాటు చేసిన ప్రాంగణంలో బతుకమ్మను మహిళలు, పిల్లా పాపలు సంబరంగా ఆడుకున్నారు. కాగా మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్ ఆధ్వర్యంలో బతుకమ్మలలో మొదటి బహుమతి జంగిలి శ్రీలత మహేందర్, ద్వితియ బహుమతి మంద లక్ష్మీ సాంబయ్య, తృతియ బహుమతి వడ్డేపల్లి కల్పన ప్రవీణ్ కుమార్‌లు గెలుచుకోగా వారికి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జంగిలి శ్రీలత రవి, పోశాల అనిత వీరమల్లు, ఉపసర్పంచ్ జంగిలి సంపత్, పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి, వార్డు



## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

**కమలాపురం ఇంటెక్వెల్ వద్ద ఏర్పాట్లు**

*మంగపేట అక్టోబర్03, ప్రభాతవార్త*
మంగపేట మండలంలో సద్దుల బతుకమ్మ పండుగ వైభవంగా ముగిసింది. గత ఎనిమిది రోజులుగా అనేక రకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి గ్రామాల్లో ఒక్కచోట చేరి ఆటా పాటలతో నృత్యాలు చేస్తారు. చివరి రోజైన సోమవారం గత రెండు రోజులుగా అడవుల్లో పూలను, గ్రామాల్లో ఎక్కడ కనిపిస్తే అక్కడ అనేక రకాల పూలను తీసుకు వచ్చి ఇంటిలో అలంకరించి బతుకమ్మలను తయారు చేశారు. గత వారం రోజులుగా గ్రామాలల్లో పండుగ వాతావరణం మొదలైంది. మహిళలు బతుకమ్మలను తయారు చేసి గ్రామాలల్లో ఒక చోట ప్రత్యేకంగా గ్రామ పంచాయితీ అధికారులు విధ్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. సౌండ్ బాక్స్‌లు ఏర్పాటు చేశారు అక్కడకు గ్రామంలోని బతుకమ్మలను మహిళలు నెత్తిన పెట్టుకుని అధికారులు ఏర్పాటు చేసిన ప్రదేశంలో ఉంచి బతుకమ్మ ఆటా పాటలతో నృత్యాలు చేశారు. బతుకమ్మలను ఎత్తుకుని మహిళలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు.



# ములుగు వార్త

## బతుకమ్మను పేర్చిన సబ్ రిజిస్ట్రార్



*ములుగు, అక్టోబర్ 3,*

*ప్రభాతవార్త :*
సద్దుల బ్రతుకమ్మను పురస్కరించుకొని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సోమవారం బ్రతుకమ్మను పేర్చారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల రంగు రంగుల పూలతో బతుక్మను పేర్చి బ్రతుకమ్మను కొలిచారు. ముస్లిం మహిళ అయినప్పటకీ కుల మతాలకు అతీతంగా బ్రతుకమ్మను పేర్చడం గమనించ దగ్గ విషయం.

## గౌడ సంఘం అధ్యక్షుడిగా అశోక్

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*
గంగారం గ్రామ సంఘము అధ్యక్షుడిగా మేడి అశోక్ ఉప అధ్యక్షులుగా పేరుమాండ్ల కనుకయ్య గౌడ్, సభ్యులుగా మేడి సదయ్యగౌడ్, మేడి శ్రీనివాస్‌గౌడ్, పాలకుర్తి పర్శరాములు గౌడ్, మేడి సతీష్‌గౌడ్, మేడి రాయమల్లు గౌడ్, వీరగోని రాజయ్యగౌడ్,ముంజాల రాయమల్లుగౌడ్, ఎరుకొండ కొమురయ్యగౌడ్, మేడి లింగయ్యగౌడ్‌లను ఎన్నుకోన్నారు. అశోక్ మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యులందరితో కలిసి గౌడ సంఘం అభివృద్ధికి తోడ్పడతానని ఆయన అన్నారు. ఆయన ఎన్నికకు సహాయపడిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మృతుని తండ్రి బిట్టు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బల్మూరి వెంకట్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*
తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయానికి అద్దం పట్టే విధంగా తెలంగాణలో పూలను పూజించే బతుకమ్మ పండుగ వేడుకలలో కాంగ్రెస్



పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ పాల్గొని ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, కమలాపూర్, వీణవంక మండలాలలో బతుకమ్మ సంబరాల్లో బల్మూరి వెంకట్ పాల్గొన్నారు.

## రైతు బంధు పేద విద్యార్థుల కోసమే

**- మాజీ జడ్‌పిటిసి**

*వీణవంక, ప్రభాత వార్త:*
యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డికి వచ్చే రైతు బంధు పేద విద్యార్థుల కోసమేనని మాజీ జడ్‌పిటిసి దాసారపు ప్రభాకర్, కో ఆప్షన్ మెంబర్, మాజీ సర్పంచ్ ఐలయ్యలు అన్నారు. సోమ వారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు అందజేస్తున్న రైతు బంధు రూపాయలను తన వ్యవసాయ అవసరాలకు వినియోగించకుండా ఇద్దరి పేద వైద్య విద్యార్థులతో పాటు సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న వారికి ఆయన అందజేస్తున్నదని ప్రకటించారు. అంతేకాకుండా నిరంతర ప్రక్రియలో భాగంగా 200 మంది పేద విద్యార్థులకు నెలకు వెయ్యి రూపాయల వంతున అందజేస్తున్నట్లు తెలిపారు. తన మార్గ దర్శకత్వంను స్ఫూర్తిగా తీసుకుని చదివే విద్యార్థులకు ఏళ్ళవేళలా అండదండలు ఉంటాయని వారు వివరించారు.

# గంగమ్మ ఒడిలోకి గౌరమ్మ

## భక్తి శ్రద్ధలతో సద్దుల బతుకమ్మ వేడుకలు

నర్సంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త

తెలుగు సాంప్రదాయాలను ఉట్టిపడేలా ఆకర్షించే సద్దుల బతుకమ్మ సోమవారం నాడు ఘనంగా ముగిసింది. 9 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఆడపడుచులు ఎంతో సంబురంగా ఈ పండుగను నిర్వహించుకున్నారు. రంగురంగుల తీరొక్క పూలతో ప్రతి రోజు ఆటలు ఆడుకొని చివరి రోజు అయిన సోమవారం ఆడపుచులంతా తెలుగింటి సాంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించుకొని ఆటపాటలతో ఉల్లాసంఘా గడిపి బతుకమ్మను నిమజ్జనం చేశారు. పట్టణంలో మున్సిపాలిటి ఆధ్వర్యంలో అంగడి సెంటర్‌లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ కమీషనర్ వెంకటస్వామితో పాటు పాలకవర్గ సభ్యులు ఏర్పాట్లను చేశారు. అదేవిధంగా డివిజన్‌లోని పలు గ్రామాల్లో మహిళలు బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ సంపత్‌రావు సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల గస్తీ తిప్పారు.



**దుగ్గొండిలో.....**

మండలంలోని వివిధ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 34 గ్రామాల్లో సర్పంచ్‌లు బతుకమ్మ ఏర్పాట్లను చేశారు. మహిళలు 9 రోజులు బతుకమ్మను ఆడి చివరి రోజు సద్దుల బతుకమ్మకు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చొకొని బతుకమ్మలను చేతపట్టుకొని ఆ గ్రామ చెరువు వద్దకు వెళ్లి మహిళలు ఒక దగ్గర బతుకమ్మలు పెట్టుకొని మహిళలు ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ పాటలు పాడుకుంటారు. అనంతరం ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకొని పోయిరవమ్మ అంటూ బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు.

**నల్లబెల్లిలో....**

గత తొమ్మిది రోజులుగా తెలంగాణ ప్రజల ఆరాధ్య పండుగ సద్దుల బతుకమ్మ పండుగ సోమవారంతో భక్తి శ్రద్ధలతో ముగిసింది. మహిళలు బతుకమ్మలను సమీప చెరువు కట్టకు తీసుకెళ్లి కోలాటాలు, బతుకమ్మ పాటలతో పండుగను ఘనంగా జరుపుకున్న అనంతరం చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ క్రతవుతో గంగమ్మ ఒడిలోకి గౌరమ్మ చేరినట్లయిందని పలువురు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గ్రామస్తులకు పోలీసులు అవగాహన కల్పించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాల అలంకరణ, బతుకమ్మ ఆడుకోవడానికి ఏర్పాటు మహిళలకు ఇబ్బంది లేకుండా చేశారు. మొత్తంగా మండలంలోని సద్దుల బతుకమ్మ ఘనంగా ముగిసింది.

**ఖానాపురంలో....**

సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని ఖానాపురం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో పోయిరావమ్మ.. బతుకమ్మ పోయి మళ్లి యేడు రావమ్మ బతుకమ్మ అంటూ ఆయా సమీప చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

**చెన్నారావుపేటలో....**

సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి.గత వారం రోజుల పాటు కొనసాగిన వేడుకలు సద్దుల బతుకమ్మతో వైభవంగా ముగిసాయి. ఇందుకోసం ఆయా గ్రామాల్లో ఏర్పాటు



చేసిన స్థలాల వద్ద ఆడపడుచులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తమకు ఎంతో ఇష్టమైన నూతన వస్త్రాలను ధరించి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో తరళివెళ్లి ఆటపాటలతో సందడి చేశారు. ఇందుకోసం విద్యుద్దీపాలు అలంకరించి తగిన ఏర్పాటు చేశారు. అనంతరం చెరువులు కుంటల్లో



బతుకమ్మల నిమ్జనం చేస్తూ పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ వేడుకున్నారు. అనంతరం ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు.

**నెక్కొండలో....**

మండలంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. నెక్కొండ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను సందరంగా అలంకరించి నూతన వస్త్రాలను ధరించి ఆయా ఆటస్థలాల వద్ద బతుకమ్మ ఆటపాటతో సద్దుల బతుకమ్మకు వీడ్కోలు పలికారు.

# దుడ్డెనుపాలుతాగమని బర్రెను తన్నమని చెప్పినట్లుగానే ఉంది

## మొక్కజొన్నను ధ్వంసంచేసి గిరిజన కుటంబాల్లో పండుగలేకుండా చేశారు

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

ప్రభుత్వం చెప్పెమాటలకు అచరణకు ఎక్కడా పొసగంటలేదు. ప్రభుత్వమే పోడు భూముల సమస్యకు శ్వాశిత పరిష్కారం చూపుతామని చెప్పడమే గాక కమిటిని వెయ్యడం అకమిటి కూడా పనిలో ఉన్నప్పటికి ఎవ్వరి పని వారిదే అనే రీతిలోనే కన్పిస్తున్నది. అదికారులే 2006 డిసెంబరు నెలలోపు పోడుసాగులో ఉన్నవారికి భూమిపై హక్కు కల్పిస్తామని అదికారులు సమావేశాలలో చెబుతున్నారు.అయితే 2006 తర్వాత కూడా పోడు కొట్టిఉండవచ్చు కమిటి పరిశీలించి 2006కుముందు సాగులో ఉన్న భూములకు హద్దులు పెట్టిన తర్వాత ప్రభుత్వం మిగిలిన భూములను గుంజుకోవచ్చు, కానిఏలాంటి ముందడుగు వెయ్యకుండానే పోడు చేసుకుని బతుకుతున్న అదివాసీ గిరిజనుల పంటలను పారెస్ట్ సిబ్బంది ధ్వంసం చేస్తున్నారు. కనీసం కమిటి నిర్ణయం వరకైనా పోడు జోలికి పోవద్దనే కనీస అదేశాలు కూడా ప్రభుత్వం నుండి రాకపోవడంతో పారెస్ట్ సిబ్బంది గతంలో మాదిరిగానే పోడు భూముల్లో వేసిన పంటలను ధ్వంసం చేసినట్లుగానే సోమవారం తెల్లవారుజామున బయ్యారం మండలంలోని పందిపంపుల గ్రామానికి చెందిన సనపరాంబాబుకు చెందిన 5ఎకరాలలలో వేసిన మొక్కజోన్నపంటను పారెస్ట్ సిబ్బంది ధ్వంసం చేశారు.ఇలాంటి సమయంలో గిరిజనమంత్రిసత్యవతి రాథోడ్,యంపి కవిత, ఎమ్మెల్యే హరిప్రియనాయక్,జడ్‌పి చైర్మన్ అంగోత్‌బిందులు జోక్యంచేసుకుని ప్రభుత్వమే పోడుకు భూములకు పట్టాలు ఇవ్వడానికి కసరత్తు చేస్తున్న ఈ సమయంలో పారెస్ట్ సిబ్బందిని కట్టడి చెయ్యాల్సి ఉండగా అందుకు విరుద్దంగా మౌనంగానే ఉండటంతో ప్రభుత్వచిత్తశుద్ధిపైననే అదివాసీలకు అనుమానాలు కులుగుతున్నాయి.నెలరోజులక్రితమే ఇదే గ్రామానికి చెందిన అదివాసీలు పోడు భూమిలో వేసిన పంటచేలపై కలుపు ముందు చల్లి అపంటను చంపేశారు. 2018 డిసెంబరులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో అటుతర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సాక్షాత్తు సియం కెసిఆర్‌యే తానే స్వయంగా గిరిజన గూడేలకు వచ్చి కుర్చివేసుకుని నాలుగైదు రోజులు ఇక్కడే ఉండి పోడు పంచాయితీ తీర్చుతానని చెప్పిన తర్వాత కూడా నేటికి వచ్చిందిలేదు, అపై పోడు సాగుదారులపై దాడులు అగిందిలేదు. కొందరు రైతులు అత్మహత్యలు చేసుకోగాక అనేకమందిపై ప్రభుత్వమే కేసులు పెట్టింది.ప్రభుత్వం ఇచ్చిన మాటని నిబెట్టుకోలేదనే బావనతోపాటు గిరిజనుల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుండటంతో మరల పోడు ముందుకు తెచ్చింది .అనేక సార్లు సియం నోటి నుండే పోడుకు శ్వాశిత పరిష్కారం చూపుతానని చెబుతూనే ఉన్నపప్పటికి అమలుకు ముందడుగు పడటంలేదు.అయితే మునుగోడు ఎన్నికల వేళ్ల వామక్షనేతలతోపాటు మునుగోడులో కూడా గిరిజనునుల అదికంగా ఉండటంతో తాత్కాలికంగానే మరల పోడు భూముల సమస్యను

పరిష్కరిస్తానని తెరపైకి తెచ్చాడనే బావనను కొందరు గిరిజనులు వ్యక్తం చేస్తున్నారు.ఎందుకంటే సియం చెప్పిన తర్వాత కూడా పంటల ధ్వంసం అగటం లేదంటేనే అనుమానాలు కలుగుతున్నాయని స్థానిక పార్టీలు అరోపిస్తున్నాయి. పోడు సాగులో ఉన్న గిరిజన రైతులు ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్నారు అ భూములను3నెలల్లో సర్వే ప్రక్రియపూర్తి చేస్తామని ఒక వైపు ప్రభుత్వమే చెబుతున్నది. ఇలాంటి స్థితిలో ఈ మూడునెలలు గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములజోలికి పోకుండా ఉండలేరా? అంటే అది సాద్యంకాదనే మాటనే పారెస్ట్ సిబ్బంది చెప్పడమేగాక అచరణలో పంటలను ధ్వంసం చేసి చూపిస్తున్నారంటేనే ఈ ప్రభుత్వం కావాలనే ధ్వంద విదానంను అమలు చేస్తుందనే బావన కలుగుతుంది.దూడను పాలుతాగమని బర్రెను తన్నమని చెప్పినట్లుగానే ఉందని పంటనష్టపోయిన రైతులఅరోపణ. ప్రభుత్వం ముందుగా గిరిజనులు ఏ సంవత్సరంలోపు సాగులో ఉన్న పోడు రైతులకు హక్కుపత్రాలు ఇవ్వదల్చుకుందో అమేరకు సర్వేపక్రియ ప్రారంబించి హద్దులు గుర్తించి అ భూములకు హక్కుపత్రాలు ఇచ్చి 2007 తర్వాత సాగులో ఉన్న భూములను స్వాదీనం చేసుకోవడమా.. లేదంటే గిరిజనులకే హక్కుకల్పించడమా అటుతర్వాత, అసలు ప్రభుత్వం నిర్ణయించిన మేరకైనా సర్వే జరగకుండానే పంటలను ధ్వంసం చెయ్యడం ఏమిటని పలు రాజకీయపార్టీలు ప్రశ్నిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ప్రభుత్వానికి మునుగోడు ఎన్నికల్లో మద్దతు ఇస్తున్న వామపక్షాలు వత్తిడి పెంచి కనీసం సర్వేజరిగేవరకైనా గిరిజనుల పోడు జోలికిపోకుండా వత్తిడి పెంచాల్సినఅవసరం ఉంది.ఇదే సమయంలో గిరిజన రిజర్వేషన్ల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిదులు కూడ సియం ఒప్పించాల్సి ఉంటుంది.ఒకవైపు వామపక్షాలు మరోవైపు గిరిజన ప్రజాప్రతినిదులు ఏ మేరకు సియంపై వత్తిడి పెంచుతారో లేదంటే మౌనంగానే ఉంటారో చూడాలి.

**పంటాలు ఇస్తామంటూనే పంటలను ధ్వంసం చేస్తారా..**

గిరిజనుల మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన పారెస్ట్ అదికారులపై చర్యలు తీసుకోవాలి

**ఎన్‌డి నాయకులు గ్రామస్తుల డిమాండ్**

బయ్యారం మండలంలోని పందింపుల గ్రామానికి చెందిన సనపరాంబాబుకు చెందిన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన పారెస్ట్ అదికారులపై చర్యలు తీసుకోవాలని న్యూడెమోక్రసి నాయకులు, అ గ్రామ గిరిజనులు సోమవారం డిమాండ్ చేసింది.అదివారం మేడారంలో చేతికివచ్చిన పత్తిపంటను ట్రాక్టర్లతో దున్నారని,సోమవారం తెల్లవారుజామున పందిపంపులలోని రాంబాబు అనే గిరిజన రైతుకు చెందిన మొక్కజొన్న పంటను ధ్వంసం చేశారని అరోపించారు.పందిపంపులలో మొక్కజొన్నను గంగారం రేంజర్ చలపతిరావు, బీట్‌అఫీసర్ అదినారాయణల అద్వర్యంలో పంటల ధ్వంసం చేశారని వారు తెలిపారు. పోడు భూముల పట్టాల పక్రియ పూర్తి అయ్యేవరకు పంటల విధస్వాంనికి,పంటచేలలో కందకాలు తవ్వకుండా ప్రభుత్వం పారెస్ట్ అదికారులకు స్పష్టమైన అదేశాలు ఇవ్వాలని ఎన్‌డి నాయకులు గ్రామస్తులు డిమాండ్ చేశారు.



## ప్రకృతినే దైవంగా పూజించే సంస్కృతి మనది: ఎమ్మెల్యే అరూరి

పర్వతగిరి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రకృతినే దైవంగా పూజించే సంస్కృతి మనదని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ రోజు సందర్భంగా వరంగల్ జిల్లా పర్వతగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 32మంది లబ్ధిదారులకు ముప్పైరెండు లక్షల మూడు వేల రూపాయల కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతినే దైవంగా పూజించే సంస్కృతి మన ఒక్క తెలంగాణకు మాత్రమే సొంతమని కొనియాడారు. సద్దుల బతుకమ్మ పండురోజు లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం మహిళలతో కలిసి ఎమ్మెల్యే బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కమల పంతులు, జడ్పిటిసి సింగులాల్, జెడ్పి కోఆప్షన్ సర్వర్, మండల రైతు బంధు అధ్యక్షులు శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ మాలతి సోమేశ్వర్‌రావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల నాయకులు పాల్గొన్నారు.



# తాటికాయలలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**-అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు**

**-దగ్గురుండి ఏర్పాట్లను పర్యవేక్షించిన సర్పంచ్ రమేష్**

*ధర్మసాగర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని తాటికాయల గ్రామంలో గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెసరు రమేష్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామ శివారులో ఉన్న బతుకమ్మ విగ్రహాల వద్ద బతుకమ్మ ఆడారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీరియల్



బల్బ్స్, బతుకమ్మ డీజే పాటలతో అక్కడికి వచ్చిన మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. మొత్తానికి తాటికాయలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. సర్పంచ్ పెసరు రమేష్ దగ్గురుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ననుబాల సోమక్క చంద్రమౌళి, ఉపసర్పంచ్ బొల్లేపాక అన్నపూర్ణ కుమార్, వార్డు సభ్యులు పెసరు రవీందర్ (జేసిబి) పెసరు స్వామి, ననూల చంద్రమౌళి,



పెసరు రమ, కోమల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

*భీమదేవరపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



మేజర్ గ్రామపంచాయితీ ముల్కనూర్‌లో సద్దుల బతుకమ్మ ఘనంగా మహిళలు నిర్వహించారు. సొమవారం మహిళలు యువతులు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బతుకమ్మ బండ ముల్కనూర్ గ్రామం మహిళలు యువతులు రంగురంగుల ఆకర్షణీయమైన పుష్పాలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలతో కోలాటాలతో సంబరాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య స్థానిక పంచాయితీ కార్యదర్శి పూర్ణచందర్ రావు బతుకమ్మ ఆకర్షణీయమైన వెలుగులతో రంగురంగులతో ఏర్పాట్లను ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి జడ్పీటీసీ వంగ రవి ఎంపీడీఓ భాస్కర్ ఎంపీఓ నాగరాజు వంగర గ్రామ కార్యదర్శి గుడికందుల మధు గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ఎంపీటీసీ అప్పని పద్మ బొల్లంపల్లి రమేష్ విద్యుత్ సిబ్బంది విజయ్ కుమార్ గాజుల సంపత్ గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు సంబరాలను తిలకించారు.

## మైనర్‌బాలికను లోబర్చుకున్న యువకుని అరెస్ట్.. రిమండ్

**- నిందితునిపై ఫోక్సో రేప్‌కేస్‌నమోదు**

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 3, ప్రభాతవార్త:*



మైనర్ బాలికను లోబర్చుకుని వీడియో వైరల్‌చేసిన నిందితుడిని అరెస్టుచేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ డి.రఘుచందర్ తెలిపారు. ఏసీపీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన గుర్రం శ్యామ్ (29) అనే యువకుడు అదేగ్రామానికిచెందిన మైనర్ బాలికను ప్రేమపేరుతో లోబర్చుకుని ఆ దృశ్యాలను వీడియోతీయడం జరిగింది. మాటిమాటికి బాలికను వీడియోతో బెదిరిస్తూ తన శారీరక వాంఛ తీరుకుంటున్నాడు. ఈక్రమంలో ఆ వీడియో స్నేహితులతో పంచుకుంటాడు. ఆ వీడియో వైరల్ కావడంతో రంగంలోకి దిగి సదరు యువకుడిని అతనికి సహకరించిన నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడైన గుర్రం శ్యామ్‌పై రేప్, ఫోక్సో కేసు, వేధించినందుకు ముఖ్యుడైన తుపాకుల సాంబరాజు(18) మిగిలిన మైనర్లయిన నలుగురిపై ఫోక్సో, ఐటీయాక్టు కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. ప్రధాన నిందితుడు శ్యామ్ అలాగే వేధింపులకు గురిచేసిన వారిలో ముక్యుడైన తుపాకుల సాంబరాజును రిమాండ్‌ఉ తరలించడం జరిగిందని ఏసీపీ రఘుచందర్, సీఐ సంతోష్ తెలిపారు.

## పెద్దపెండ్యాల జీపి సిబ్బందికి బట్టలు పంపిణీ చేసిన సర్పంచ్ అన్నమ్మ

*ధర్మసాగర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా మండలంలోని పెద్దపెండ్యాల గ్రామ పంచాయితీ సిబ్బందికి సర్పంచ్ ఆకారపు అన్నమ్మ లక్ష్మీనారాయణ బట్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకారపు అన్నమ్మ మాట్లాడుతూ పండుగ పూత గ్రామంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, పడుగలను సంతోషంగా జరుపుకునే ముఖ్య ఉద్దేశ్యంతోనే బట్టలు పంపిణీ చేసినట్లు తెలిపారు. దసరా పండుగను అందరూ సంతోషంగా, ప్రశాంత వాతారణంలో జరుపుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కారోబార్, జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివానగర్‌లో బతుకమ్మ వేడుకలు

*ఖిలావరంగల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 34వ డివిజన్‌లోని మెట్లబావి, స్థానిక రామాలయంలో బతుకమ్మ పండుగను మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య ఆడిపాడి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలకు స్థానిక కార్పోరేటర్ దిడ్డి కుమారస్వామి, హాజరై మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సభ్యులు శ్రీరామ్ రాజేష్, టిఆర్ఎస్‌లో డివిజన్ అధ్యక్షుడు పగడాల సతీష్ కలకొండ అభినష్; అక్షిత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబురాలు

*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండలంలోని గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌ల ఆద్వర్యలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.గ్రామాల్లోని మహిళలు అందరూ ఉత్సాహంతో పాల్గొన్నారు.తీరొక్క పూలతో చేసిన బతుకమ్మలను ఒక్క దగ్గర చేర్చి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు.అనంతరం దగ్గరలోని చెరువులో నిమజ్జనం చేశారు.ఈ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ సర్పంచ్‌లు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.




## ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా పండగ శుభాకాంక్షలు

**- మాజీ మంత్రి కొండా సురేఖ**

*పోచమ్మమైదానం, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహ నగర ప్రజలకు ఆడపడుచులకు, పేదల ఆశాజ్యోతి మాజీ మంత్రి కొండా సురేఖ సద్దుల బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బతుకమక్మ పండగ సందర్భంగా వారి నివాసంలో కొండా సురేఖ స్వయంగా వివిధ రకాల పూలతో బతుకమ్మను పుర్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పువ్వులను పూజించే గొప్ప సంస్కృతికి తెలంగాణ ప్రజలదని ప్రతి ఒక్కరూ పండగను ఆనందోత్సహాల మధ్య జరుపుకోవాలని అదే విధంగా బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి అద్దంపడుతుందని మహిళలు సద్దుల బతుకమ్మ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## బతుకమ్మ ఆట స్థలాన్ని పరిశీలించిన కాజీపేట ఏసీపీ శ్రీనివాస్

*ఎల్కతుర్తి, అక్టోబర్ 3, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఉన్న స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో ఉన్న స్థలాన్ని బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరిశీలించడం కోసం మండల కేంద్రానికి వచ్చిన కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ స్థలాన్ని చూసి పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ అంబేద్కర్ వాదులతో నరకాసుర వధను జరుపుకునే వారితో మాట్లాడారు. జరగబోయే నరకాసుర వధను అంబేద్కర్ స్థలంలో చేయకూడదని అంబేద్కర్ వాసులు దాన్ని వ్యతిరేకిస్తున్న విషయాన్ని ఏసీపీ శ్రీనివాస్‌కు వివరించారు. స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్సై పరమేష్ స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడిడ, ఎంపీటీసీ కడారి రాజు సమీక్షలో అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న స్థలాన్ని పరిశీలించి నరకాసుర వధ ప్రభుత్వ కార్యక్రమమే అంబేద్కర్ కూడా రాజ్యాంగ నిర్మాతన ఆయన కూడా అందరివాడే అని యువజన నాయకులు యూత్ సభ్యుల ఏ పండగ అఇయన సక్రమంగా నిర్వహించుకోవాలని చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయకూడదని నరకాసుర వధ కోసం మూల స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరు అతిక్రమించినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈసీపీ శ్రీనివాసి, సీఐ శ్రీణివాస్ ఎస్సై పరమేష్ కానిస్టేబుళ్లు అంబేద్కర్ నాయకులు, చేరాలు ఆనంద్ రాజు, అల్లకొండ రాజు తదితరులున్నారు.

## బైండోవర్‌ను ఉల్లంఘించిన వ్యక్తికి లక్షరూపాయల జరిమాన విధింపు

*ఖానాపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త*

నాటు సారా కేసులో బైండోవర్‌ను ఉల్లంఘించిన వ్యక్తికి లక్షరూపాయలు జరిమాని విధించిన సంఘటన ఖానాపురం మండలంలోని బోటుమీదితండాలో నెలకొంది. వివరాల్లోకి వెళితే తండాకు చెందిన భూక్య బాలు గతంలో నాటు సారా తయారు చేస్తూ దొరకగా ఆ వ్యక్తిని పోలీసుల ముందు బైండోవర్ చేయగా మళ్లి నాటు సారు తయారు చేస్తూ దొరికగా బైండోవర్ కేసును ఉల్లంఘించిన ఆ వ్యక్తికి సోమవారం కేసు నమోదు చేసి, తహసీల్దార్ ఎంఆర్వో లక్ష రూపాయల జరిమాను విధించారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్‌హెచ్‌వో రాజసమ్మయ్య అన్నారు.

# ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అండతో బినామీల భూదందా

***జఫర్‌గడ్, అక్టోబరు 3, ప్రభాతవార్త:***
వరంగల్ నగర పరిసర ప్రాంతాల్లోని విలువైన పేదల భూములను కబ్జాలుచేస్తూ భూదందాలకు పాల్పడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అండతో వారి బినామీలు చేస్తున్నా భూముల ఆక్రమణ దందాలకు పాల్పడుతున్న వారిపై విచారణ జరిపి కఠినచర్యలు తీసుకోవాలని ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జి చింత ఎల్లస్వామి డిమాండ్‌చేశారు. జఫర్‌గడ్ మండలం సెంటర్లో ఎమ్మెల్యే ఆరూరి దిష్టిబొమ్మ దగ్ధంచేశారు. ఈసందర్భంగా ఎల్లస్వామి మాట్లాడుతూ భూములను కబ్జాచేస్తూ భూదందాలకు పాల్పడుతన్నారని, అంతేగాకుండా సామాజిక ఉద్యమనేత మందకృష్ణమాదిగ భూమి కబ్జాచేశారంటే ఇక పేదల భూముల పరిస్థితులు ఏమిటో అర్థం చేసుకోవచ్చునన్నారు. మంద కృష్ణ మాదిగ వ్యవసాయభూమి వారి తల్లిదండ్రుల వారసత్వంగా పొందిన 14గుంటల భూమిని న్యూశాయంపేట సర్వే నెంబర్ 121సీలో గల గుండ్రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పేరున రికార్డు అయ్యిందని, ఈయన వరంగల్ డీసీసీబీ డైరెక్టర్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బినామీ అని వారన్నారు. అంతేగాకుండా ఎమ్మెల్యే బావమరిది పేరు మీద మరో సర్వేనంబర్ కూడా పదిగుంటల భూమి ఆక్రమించారని వారన్నారు. ఈ భూమి ఎలాంటి క్రయవిక్రయాలు రిజిస్ట్రేషన్లు జరగకుండానే కబ్జాలకు పాల్పడడం దారుణమన్నారు. దళితుల భూములను దురాక్రమణకు పాల్పడితే ఎస్సీఎస్టీ అట్రాసిటి చట్టపరిధిలోకి వస్తుందని, ఆక్రమించిన రాజేశ్వర్‌రెడ్డిపై దాని వెనుకున్న వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ భూకబ్జాలపై ఆరూరి రమేష్ అతని అనుచరులు బినామీల ఆగడాలను ఆపకపోతే పోరాటం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల కోఇన్‌చార్జి తాటికాయల హరికృష్ణ, అశోక్‌బాబు, మల్లయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.



## జనగామ వార్త

## ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

***లింగాలఘణపురం, అక్టోబరు 3, ప్రభాతవార్త:***
మండలంలోని ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లుట్ల గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా



జరుపుకున్నారు. తెలంగాణలో అన్నిటికంటె పెద్దపండుగ బతుకమ్మ పండుగ. ఇక్కడి ప్రజలకు ఆశకు, యాసకు, భాషకు మాండలికారనికి బతుకమ్మ పాట వేదిక. భారతీయులంతా దేవతలను పూలతో పూజిస్తారు తెలంగాణ ప్రజలు మాత్రం పూలలోనే దేవతలను దర్శిస్తారు. దేవతారూపం పొందిన పూల జాతర బతుకమ్మ. మహాలయ అమావాస్యతో మొదలై ఆశ్వయుజ శుద్ధపాడ్యమి నుంచి మహార్నవమి వరకు జరుగుతుంది. ప్రకృతితో మనిషికి ఉండే సంబంధాన్ని స్పష్టంగా చెప్పిన పండుగ ఇది. తెలంగాణ మహిళల హృదయమే బతుకమ్మ. పుట్టింటి నుంచి మెట్టినింటికి వెళ్లినా చిన్ననాటి జ్ఞాపకాలను కలకాలం పదిలంగా దాచిపెట్టే పండుగ అని వారు అన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

***స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 3, ప్రభాతవార్త:***
శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీమాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన అమ్మవారు సోమవారం



దుర్గామాత అవతారంలో అలంకరించారు. వేదపండితులు శేఖర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈపూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి అమ్మవారి ఆశిస్సులు తీసుకున్నారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో కూడా అద్వయిజరి కమిటీ మాజీ సభ్యులు ఆకుల కుమార్, ఎంపీటీసీ గన్ను నరసింహులు, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బంగ్లాశ్రీనివాస్, కమిటీ అధ్యక్షుడు గడ్డం కృష్ణమూర్తి, గన్నుకార్తిక్, సరాబు శశిక్, వేళ్లసురేందర్, కూరెల్లి భానుప్రకాష్, గన్ను ఉమాశంకర్, ఏదునూరి సతీష్, పల్లెర్ల రంజిత్, విష్ణు శంకర్, అన్నదాతలు అక్కినపల్లి హరిప్రసాద్, పోకలరవి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, జానకిరామ్, పులివినయ్, పొగాకు ధనుంజయ్, పొన్నశ్రీధర్ భక్తులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు

***జఫర్‌గడ్, అక్టోబరు 3, ప్రభాతవార్త:***
తెలంగాణకే తలమానికమైన సద్దుల బతుకమ్మపండుగ వేడుకలు అన్నిగ్రామాల్లో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించు కున్నారు. ఈసందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి



బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆటపాటలతో అందరిని ఆకట్టుకునేలా జరుపుకున్నారు. ఈసందర్భంగా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### - ఎమ్మెల్యే రాజయ్య

***జఫర్‌గడ్, అక్టోబరు 3, ప్రభాతవార్త:***
గ్రామాల అభివృద్ధికోసం ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే మండలంలోని రఘునాథ్‌పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి బతుకమ్మ ఘాట్‌వద్ద ఎంపి లాయిడ్స్ నిధుల నుంచి రూ.20లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైటింగ్ సిస్టమ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంకోసం చేసిన తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ భాగమైందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ఊరువాడ ఒక్కచోట చేరి తీరొక్క రంగుల పూలను పేర్చి ఆడబిడ్డలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండుగ బతుకమ్మ తొమ్మిదిరోజుల పాటు ప్రభుత్వం బతుకమ్మ వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించడమే కాకుండా తెలంగాణ ఆడపడుచులందరికి బతుకమ్మచీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబిశ్రీనివాస్, వైస్‌ఎంపీపీ కొడారి కనకయ్య, గ్రామసర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి, పెద్దిరెడ్డి, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్లవెంకటస్వామి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

***రఘునాథపల్లి, అక్టోబరు 3, ప్రభాతవార్త:***
మండలకేంద్రంతోపాటు మండేలగూడెం, కంచనపల్లి, మేకలగట్టు, గబ్బెట, వెల్ది, శ్రీమన్నారాయణపురం, ఖిలాషాపురం గ్రామాలతోపాటు అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి తెలుగింటి ఆడపడుచులు తీరొక్క రంగుల చీరలతో ముస్తాబై బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆటపాటలతో అందరిని ఆకట్టుకునే విధంగా సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్‌ల ఆధ్వర్యంలో అటస్థలాలను చదునుచేసి విద్యుత్‌సౌకర్యం ఏర్పాటుచేశారు. పండుగ వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరుగకుండా పోలీసులు అలగే గ్రామనాయకులు ముందస్తుగా అన్ని ఏర్పాటు చేశారు. కార్య క్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, సర్పంచ్‌లు ఉత్తెపు ఉమారాణి, గవ్వాని విజయ, కొయ్యడ మల్లేశ్, గడ్డమీది సంధ్యారాణి, జిట్టబోయిన రాజు, ముప్పిడి శ్రీధర్, బొల్లపల్లి మంజుల, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## మండల మీడియా వ్యవహారాల ఇన్‌చార్జిగా బోయినిరాజు

***లింగాలఘణపురం, అక్టోబరు 3, ప్రభాతవార్త:***
తెరాస మండలపార్టీకి సంబంధించిన లింగాలఘణపురం మండల తెరాస అధికార ప్రతినిధి బోయిని రాజును లింగాలఘణపురం మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమిస్తూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాలు జారీచేశారు. ఈసందర్భంగా బోయిని రాజు మాట్లాడుతూ తనను మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమించ డంపట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియచేశారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

***స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 3, ప్రభాతవార్త:***
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. తాటికొండ ఉన్నత పాఠశాలలో 1999-2000వ సంవత్సరం పదవ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం 22ఏళ్ల తరువాత జరిగింది. ఈసందర్భంగా వారు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. అనంతరం ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు సౌమిత్రి ధర్మాచార్యులు, కుమారస్వామి, చంద్రశేఖర్,కిష్టయ్య, కుంభజు రాములు విద్యార్థులు పాల్గొన్నారు.



# రేగొండలో రెచ్చిపోతున్న మద్యం మాఫియా

-మద్యం డాన్ కనుసన్నాల్లో మద్యం వ్యవహారం..!

-ప్రతి నెల వాటాలు పంపిస్తున్నందుకేనా ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కరువు..?

-గతంలో ఓ జర్నలిస్టుపై మద్యం డాన్ అసభ్య పదజాలం..!!

రేగొండ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

రేగొండ మండలకేంద్రంలోని మూడు వైన్‌స గోరికొత్తపల్లి గ్రామంలో ఒక్కటి మద్యం షాపులకు ప్రభుత్వం అనుమతించగా మదయం మాఫియా లీడర్లు సిండికేట్‌గా మారి మద్యం వ్యవహారం అంతా ఒక ప్రముఖ నాయకుడికి అప్పజెప్పడం జరిగిందని, ఈవ్యవహారం అంతా డాన్ కనుసన్నాల్లోనే నడుస్తొందని, రూగొండ మండలకేంద్రంలో ఉన్నటువంటి రెండు మద్యం షాపుల నుండి ఆటోల ద్వారా బెల్ట్‌షాపులకు మద్యాన్ని సప్లై చేస్తున్నట్లుగా జరుగుతుందని, మరొక షాప్‌తో పాటు గోరికొత్తపల్లి శ్రీలక్ష్మీ నరసింహ వైన్స్ మద్యం వినియోగదారులకు అందుబాటులో ఉండి ఎమ్మార్పీ రేట్ కన్న అధిక రేట్లు వసూలు చేస్తూనే మద్యం వినియోగదారులకు కావలసినటువంటి మద్యం కాకుండా వ్యాపారులకు ఇష్టం వచ్చిన, లాభం ఎక్కువగా వచ్చేటువంటి మద్యాన్ని అంటగడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మద్యం ప్రియులు తెలుపుతున్నారు. వైన్స్ షాపులో దొరకని మద్యం బెల్టు దుకాణంలో ఎలా దొరుకుతుందని ప్రశ్నిస్తున్నారు. ఒక్కొకక్క మద్యం సీసాకు సుమారు రూ.50 నుంచి



రూ.80 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని మదయం వినియాగదారులు ఎద్దేవా చేస్తున్నారు. అదేవిధంగా బెల్టు షాపుల్లో మద్యం ధరలకు రెక్కలు వచ్చాయని తెలిపారు. ఇట్టి విషయంపై మద్యంప్రియులు మద్యం వ్యాపారస్థులను అడగగా ఇదేక్రమంలో రాజకీయ నాయకుల అండ చూసుకొని మద్యం మాఫియా లీడర్లు అసభ్య పదజాలంతో మద్యం ప్రియులను బెదిరింపులకు గురి చేస్తున్నారని తేల్చుతున్నారు. ఈదందా నిత్యం కొనసాగుతున్నా క్రమంలో ఎక్సైజ్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అబ్కారి అధికారులకు వాటాల ప్రకారం మామూళ్లు అందుతున్నాయి కాబట్టి ఇంత దందా జరుగుతున్న కానీ చూసిచూడనట్లు వ్యవహరించడం జరుగుతుందని అనుకుంటున్నారు. మద్యం దుకాణాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేసి, మద్యం దందాను అరికట్టాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులపై ఉందన్నారు. ఈదందా విషయమై ఓజర్నలిస్టు వివరణ అడుగగా అసభ్య పదజాలంతో మాట్లాడినట్లు తెలిపారు.

**-ఇష్టానుసారంగా మద్యం వ్యాపారస్థులు వ్యవహరిస్తున్నారు..**

**-శ్రీరామ్ సంతోష్ : నిజాంపల్లి**

మద్యం వ్యాపారస్థులు మద్యం వినియోగదారులకు కావలిసినటువంటి మద్యాన్ని ఇవ్వకుండా ఏదో తెలియని మద్యాన్ని అంటగడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఇదేమని అడిగితే బెదిరింపులకు పాలపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-సమయపాలన పాటించని మద్యం దుకాణాలెందుకో..?**

**-బొమ్మకంటి రవి**

గోరికొత్తపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటైన శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ దుకాణం సమయపాలన పాటించకుండా సాయంత్రం 6గంటల వరకే వైన్స్ షాపును మూసి వేయడం పట్ల మద్యం ప్రియులు బెల్టు దుకాణాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదురవుతుందని తెలిపారు. ఈబెల్టు దుకాణాల్లో మద్యం సీసాకి సుమారు రూ.50నుంచి రూ.80 వరకు అదనంగా అంటగడుతున్నారు. వైన్ షాపులు 8గంటల వరకు తెరిచి ఉంచాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-ఏదో తెలియని మద్యాన్ని అంటగడుతున్నారు..**

మద్యం వ్యాపారస్థులు మద్యం వినియోగదారులకు కావలసిన మద్యాన్ని కాకుండా ఏదో తెలియని మద్యాన్ని అంటగడుతూ ఒక్కొక్క మద్యం సీసీకు రూ.210 నుంచి రూ.250 వరకు వసూలు చేస్తూ అంటగడుతున్నారు. సాధారణ ప్రజలు ఇంత ధర పెట్టి మద్యం తాగాలంటే ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-ఎక్సైజ్ అధికారులు చొరవ చూపాలి..**

**-మద్యం ప్రియులు**

ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు చొరవ తీసుకొని బెల్టు షాపులు రద్దు చేయాలని, మద్యం ప్రియులకు కావల్సిన మద్యాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.




## స్వామి వారిని దర్శించుకున్న ఆర్టీసీ ఎండి సజ్జనార్

మహదేవపూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని సోమవారం తెలంగాణ ఆర్టీసి ఎండి, వైస్ ఛైర్మన్ వి.సి సజ్జనార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా వారు ఆలయ రాజగోపురం వద్ద నుండి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు స్వామి వారికి అభిషేకం, ఆమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి స్వామి వారి శేష వస్త్రాలను అందజేసి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్ కుటుంబ సభ్యులు, కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్, కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్ రావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లెక్సీని చింపేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

-బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి

-బిజేపికి వస్తున్న ప్రజాదరణ చూసి ఒర్వలేకనే ఫ్లెక్సీల చింపేత

కాటారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో బిజేపి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే అధికార పార్టీకి చెందిన బిజేపి ఫ్లెక్సీలను చింపి వేశారని బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి సోమవారం ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలిలలో బిజేపి పార్టీ తరపున దసరా, దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీన్ని జీర్ణించుకోలేని కొంతమంది ఫ్లెక్సీలను చింపేవేపించారని అన్నారు. రానున్న కాలంలో మంథనిలో బిజేపి గెలుస్తుందని, రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈవిషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డితో పాటు మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, బిజేవైఎం మండల అధ్యక్షుడు ముద్రకోళ్ల సుదాకర్, ఉడుముల వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## పూలను ఆరాధించే సంస్కృతి తెలంగాణదే..

-జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్

-కాటారం సబ్ డివిజన్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కాటారం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



పూలను ఆరాధించే సంస్కృతీ ఒక్క తెలంగాణకే ఉందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. సోమవారం కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మలహర్ రావు, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాల్లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ మాట్లాడుతూ..తొమ్మిది రోజుల నుండి పూలను ఆరాధిస్తూ ప్రత్యేక అంకరణలతో బొడ్డెమ్మ, బతుకమ్మలను పేరుస్తూ మహిళలు ఎంతో కోలాహలంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏప్రాంతంలో లేని విధంగా తెలంగాణలోనే పూలను ఆరాధిస్తూ పండగను జరుపుకోవడం మన సంస్కృతి, సాంప్రదాయాలను నిదర్శనం అని అన్నారు. అదేవిధంగా దసరా పండగను సైతం జిల్లా ప్రజలు ఆనందోత్సహాల నడుమ ఘనంగా జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా కాటారం సర్పంచ్ తోట రాధమ్మ ఆధ్వర్యంలో బతుకమ్మను స్వయంగా పేర్చారు. కాటారం మండలకేంద్రంలో ఆయా ప్రధాన కూడళ్ల వద్ద మహిళలు ఆటపాటలతో ఎంతో సంతోషంగా ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# చిట్యాలలో వైభవోపేతంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

చిట్యాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు బొడ్డెమ్మను వివిధ రూపాలలో తీరొక్క పూలతో అలంకరించి పూజించారు. చివరి రోజైనా సద్దుల బతుకమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో తయారు చేసి ఊరేగింపుగా తీసుకువచ్చారు. చెరువు గట్లపై ఆటపాటలతో కనువిందు చేశారు. మహిళలు, పిల్లలతో గ్రామాలన్నీ కాంతులీనాయి. బతుకమ్మ నిమజ్జనం అనంతరం వాయినాలు తీసుకొని మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమానికి ముందు ప్రతి గ్రామంలో డిజే సప్పుళ్లతో బతుకమ్మ పాటలు మారుమ్రోగాయి.



# పోయిరా బతుకమ్మ...పోయిరావమ్మ....

**-అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు**

**-మహిళలతో నిండిన మైదానాలు**

**-పండుగ కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

భూపాలపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త



ఘనంగా పూల పండుగ పెద్ద బతుకమ్మ చివరి రోజు మహిళా లోకం ఘనంగా నిర్వహించుకుంది. తొమి మ్మది రోజుల పాటు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించిన మహిళాలోకం సద్దుల బతుకమ్మ రోజు సోమవారం కావటంతో పెద్ద ఎత్తున బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ బతుకమ్మను అత్యంత వైభవంగా బతుకమ్మలను రోజంతా ఉపవాసంతో పేర్చి సద్దుల బతుకమ్మను గంగమ్మ చెంతకు తరలించారు. పలు రకాలకు చెందిన పూలతో తయారు చేసిన బతుకమ్మలను మహిళలు, యువతులు అత్యంత భక్తి శ్రద్ధలతో తయారు చేసి సోమవారం సాయంత్రం బ్యాండు మేళాలతో ఒకచోటికి చేర్చి ఆటపాటలతో అలరించారు. భూపాలపల్లి పట్టణంలోని మున్సిపాలిటి పరిధిలోని 30 డివిజన్‌ల పరిధిలో మహిళలు ఆడుకునేందుకు మున్సిపాలిటి పాలక వర్గం పలు ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్, సుభాస్ కాలనీ, బిఆర్ అంబేద్కర్ స్టేడియం, మిలినియం క్వార్టర్స్, 8 ఇంక్లయిన్ కాలనీల వద్ద గల ఏర్పాటు చేసిన ప్రాంగణాలలో సద్దుల బతుకమ్మను నిర్వహించుటకు మున్సిపాలిటి ఏర్పాట్లు చేసింది. పట్టణంలోని పలు కాలనీలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాత కూరగాయల మార్కెట్‌తో పాటు సింగరేణి ఏర్పాటు చేసిన పలు ప్రాంతాల్లో అధిక సంఖ్యలో హాజరై సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ప్రధాన రోడ్డుపై రాకపోకలకు ఎటువంటి అటంకం కలగకుండా పోలీసులు తగు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని పట్టణంలోని ప్రధాన రోడ్డులోని కూడల్ల వద్ద బతుకమ్మను పేర్చటం కోసం అవసరమయ్యే పూలు, పండ్లు ఇతర సామాగ్రిని విక్రయాలు చేపట్టగా సోమవారం ఆయా ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. కేసిఆర్ చేతిలో బంది అయిన బతుకమ్మ కాదు సంక్షేమ బతుకమ్మ కావాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అద్యక్షుడు అప్పం కిషన్ ఆద్వర్యంలో మహిళలు బతుకమ్మ పేర్చారు. విఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులు బతుకమ్మలపై నిరసన తెలుపుతూ బతుకమ్మలను పేర్చటం జరిగింది. పట్టణంలో బతుకమ్మలను ఆడుకునేందుకు మహిళలు, యువతులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పట్టణంలో ఎక్కడ చూసినా బతుకమ్మలతో కిటకిటలాడింది.

# సింగరేణి ఆద్వర్యంలో ఫ్యామిలీ డే వేడుకలు

భూపాలపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ఆద్వర్యంలో సింగరేణి సేవా సమితి ఫ్యామిలీ డే వేడుకలు పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం, నృత్య పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులను జీఎం బళ్లారి శ్రీనివాసరావు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి మాదవి శ్రీనివాసరావులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరి కావ్య విజయప్రసాద్, ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, ఏజిఎం రామలింగం, జోతి, డిజిఎం రమేష్‌బాబు, అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, ఏరియా సర్వే అధికారి రాజగోపాల్, ఎస్టేట్ అధికారి కుమారస్వామి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.



# కళాకారులకు అండగా ఉంటా

గణపురం, అక్టోబర్ 03, ప్రభాతవార్త



కళాకారులకు అండగా ఉంటామని గణపురం పీఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. గణపురం మండలంలోని లక్షా మ్రెడ్డిపల్లి గ్రామంలో సోమవారం డప్పు కళాకారులకు స్వంత ఖర్చులతో పోరెడ్డి పూర్ణ్ణచంద్రారెడ్డి అందజేశారు. భూపాలపల్లి ఎంఎల్‌ఏ సహకారంతో డప్పు కళాకారులకు సహకారంగా ఉంటామని, ఎంఎల్‌ఏ నాయకత్వంను బలపరచాలని ఈ సందర్భంగా కోరారు.

# మావోయిస్టులకు సహకరించ వద్దు

**-పలిమెల ఎస్ఐ కె.అరుణ్**

**-అప్పాజీపేటలో పోలీసు కమ్యూనిటీ కాంటాక్ట్**

పలిమెల, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మావోయిస్టులకు సహకరించ వద్దని పలిమెల ఎస్ఐ కె.అరుణ్ సూచించారు. సోమవారం మండలంలోని అప్పాజీపేటలో కార్డెన్ సర్చ్, పోలీసు కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ అరుణ్ మాట్లాడుతూ..మావోయిస్టులు ఎలాంటి దుశ్చర్యలకైన పాల్పడే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి సహకారం చేయవద్దని ప్రజలకు సూచించారు. మావోయిస్టులు ప్రభుత్వ విధానాలకు, అభివృద్ధి పనులకు విరోధకులని తెలిపారు. ప్రజలను అడ్డుగా మలుచుకొని అర్థం లేని సిద్ధాంతాలను ప్రజలపై ప్రేరిపితం చేస్తున్నారని అన్నారు. అనంతరం గ్రామంలోని పిల్లలకు బిస్కట్లు పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రజలు ఒకరినొకరు సహకరించుకోవాలని, ఏదైనా సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పోలీసులకు తెలుపాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ అరుణ్‌తో పాటు సివిల్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి అద్దం పట్టేది దసర పండుగ

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి**

**-జూకల్‌లో బతుకమ్మ విగ్రహ ఆవిష్కరణ**

చిట్యాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి అద్దం పట్టేది దసరా పండుగ అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని జూకల్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు అత్యంత వైభవోపేతంగా జరుపుకునే పండగ సద్దుల బతుకమ్మని తెలిపారు. తొమ్మిది రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో పూలను దేవతలుగా మలిచి తెలంగాణ సంస్కృతిని చాటి చెబుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం సద్దుల బతుకమ్మ ఉత్సవాలు దేశ నలుమూలలకు చేరిందని గుర్తు చేశారు. సద్దుల బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మహిళలకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. జూకల్ గ్రామంలో బతుకమ్మ విగ్రహన్ని ఏర్పాటు చేయడం అభినందనీయంమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఉపసర్పంచ్ ఆనంద్ రెడ్డి,ఎంపిటీసీ జంబుల తిరుపతి, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ గణపతి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శులు రవీందర్ రావు, ఏరుకొండ రాజేందర్, మెరుగు సంపత్, మన్నెం శ్రీనివాస రావు, నాయకులు పాండ్రాల వీరస్వామి, పిట్ట సురేష్ బాబు, పెరుమాండ్ల రవీందర్, అల్లం రవీందర్, గుండా రవీందర్, రమణా చారి, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోయిరా బతుకమ్మ... మళ్లీ రా బతుకమ్మ....

### - ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కురవి, అక్టోబర్ 03, ప్రభాతవార్త:

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో మహిళలు సద్దుల బతుకమ్మను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పలు పూలతో పేర్చిన బతుకమ్మను గ్రామంలోని వీధుల గుండా నృత్యాలతో, మేళతాళాలతో చెరువు కట్టకు చేరుకొని బతుకమ్మ పాటలతో మహిళలు ఆనందోత్సవాలలో మునిగితేలారు. అనంతరం సద్దుల బతుకమ్మను పోయిరా బతుకమ్మ మళ్లీ రా బతుకమ్మ అంటూ నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని ప్రసాదాలు పంపిణీ చేశారు. గుండ్రాతిమడుగులో జెడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా సీరోలు గ్రామంలో సర్పంచ్ రంగమ్మ, ఎంపీటీసీ బోజ్యా నాయక్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర వ్హించారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి, కిషోర్‌వర్మ, జంగిలి హరిప్రసాద్, సర్పంచ్ నూతక్కి పద్మా నర్సింహారావు, ఎంపీటీసి చిన్నం భాస్కర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## అజయ్‌మిశ్రాను మంత్రి వర్గం నుండి తొలగించాలి

### - కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన రైతు సంఘాలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:

లకింపూర్ కేరీ ఘటనకు ప్రధాన బాధ్యులైన కేంద్రమంత్రి అజయ్ మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించి అతని కుమారుడు ఆశిస్ మిశ్రా బెయిల్ రద్దు చేసి అరెస్టు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చ ఇచ్చిన పిలుపు మేరకు పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో లకింపూర్ కేరీలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులపై అమానుష హత్యాకాండకు సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు మండల వెంకన్న, గుణగంటి రాజన్న, ఆకుల రాజు, వీరన్న, నల్లపు సుధాకర్, హలావత్ లింగ్యానాయక్, సామ పాపయ్య, తెల్లబోయిన లక్ష్మయ్య, గుజ్జు దేవేందర్, చైతన్య, దుడ్డెల రామ్మూర్తి, కుర్ర మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గంగమ్మ ఒడిలోకి సద్దుల బతుకమ్మ

గార్ల, అక్టోబర్3 ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు మండంలోని అన్ని గ్రామాలలో పంచాయితీల సర్పంచ్ ఆద్వర్యంలో ఆద్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ వారోత్సవాలలో భాగంగా చివరి 9వ రోజైన (దుర్గాష్టమి) సద్దుల బతుకమ్మ వేడుకలలో జడ్పిటిసి జాటోత్ జాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, సర్పంచ్‌లు అజ్మీర బన్సిలాల్ బతుకమ్మల నిమజ్జన కార్యక్రమంలో ప్రదర్శనలో పాల్గొన్నారు. ఘనంగా జరుపుకునేందుకు తెల్లవారు జామూనే ఆడ,మగ పిల్లలు పెద్దవారు లేచి ఇంటింటి అన్వేషణతో పాటు అడవిలో ఈకాలంలో అరుదుగా పూసే తంగేడు, గూనుగుపూలు, గుమ్మడిపూలు, సీతమ్మజడపూలు, మందార, బీరపూలు, గోరంటపూలు, రుద్రాక్షపూలు, టేకుపూలు, తీరొక్క పూలు సేకరించి పోటీపడుతు భారిగా అలంకరించి పసుపుతో గౌరమ్మను తయారు చేసి సేకరించిన పూలతో వైభవంగా సద్దుల బతుకమ్మను పేర్చడం తెలంగాణ బతుకమ్మ సంస్కృతి, సంప్రదాయాలను తూచా తప్పకుండా పాటిస్తు భవిష్యత్ తరాలకు అందించడం ఎంతో గౌరవం ఉందని వారు అన్నారు. బతుకమ్మను ప్రతి ఇంటి నుండి ఆడపిల్లలు, మహిళలు నెత్తిన మోస్తు పురవీధుల గుండా బయలుదేరగా, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, పాలకమండలి సభ్యులు పంచాయితీ ఆద్వర్యంలో బతుకమ్మలను డీజే బతుకమ్మ పాటలు, బ్యాండు మేళాల మద్య బొడ్రాయమ్మ తల్లిని ధరించుకొని అటు నుండి ప్రతి యేటా ఆడుకొనే పాఖాల ఏటి ఒడ్డున బతుకమ్మ తల్లి బిడ్డల విగ్రహం వద్దకు చేరుకొని వివిధ పార్టిల నాయకులతో కలిసి బతుకమ్మ ఆటలను కార్యక్రమాన్ని ప్రారంభించారు. బతుకమ్మల చుట్టు మహిళలు నిలబడి చప్పట్లు కొడుతు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు మాతల్లి బతుకమ్మ ఉయ్యాలో అంటు డిజే పాటలు, ఆటలు, కోలాలటాలు వేస్తు సంబరంగా ఆడారు. అనంతరం పసుపుతో చేసిన గౌరమ్మకు భక్తిగా పూజలు చేసి తయారు చేసిన తీపి వంటకాలను నైవేద్యంగా ఆరగింపచేసి ఇచ్చుకున్నావమ్మా వాయినం, పుచ్చుకోవమ్మా వాయినం అంటు పోయి రావమ్మ గౌరమ్మ అంటు పాఖాల ఏటిలో నిమజ్జనంగా బతుకమ్మను గంగమ్మ ఒడిలోకి సాగనప్పారు. అనంతరం పేర్చిన బతుకమ్మలలో ఉత్తమ బతుకమ్మల మహిళలకు పంచాయితీ ఆద్వర్యంలో బహుమతుల అందజేశారు. సర్పంచ్, ఎస్సైలు బతుకమ్మల విశిష్టత గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు బాణోత్ లావణ్య, వట్టంజానకీరాణి, మోతిలాల్, జ్యోతి, శంకర్, భారతి, భూక్యబుజ్జి, ఎన్.జ్యోతి, ప్రవళిక, బాబురావు, తారాబాయి, రాంబాయి, రుక్మిణి, సక్రు, ఎంపిటిసిలు గుండెబోయిన నాగమణి, పసుపులేటి సుజాత, మంజుల, సుగుణాదేవి, ఆలోత్ పరేంగన్, ఉపసర్పంచ్ ఉమామహేశ్వరరావు, టిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పానుగంటి రాధాకృష్ణ, గార్ల, సీతంపేట గ్రామ టిఆర్ఎస్ నాయకులు, ఎస్సై బాణోత్ వెంకన్న బందోబస్తు నిర్వహించి పర్యవేక్షించారు. వార్డుసభ్యులు శ్రీనివాస్, నాగరాజు, ఆయా పంచాయితీల కార్యదర్శులు, సిబ్బంది కిషోర్, కలీం, మహిళలు, పాల్గొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

### - భక్తి శ్రద్ధలతో సద్దుల బతుకమ్మ వేడుకలు

### - పెద్ద ఎత్తున ఆటపాటలతో హోరెత్తించిన మహిళలు

మరిపెడ, అక్టోబర్ 03, ప్రభాతవార్త:

తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ. ఈ పండుగను మహిళలు సోమవారం మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలో వివిధ గ్రామాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలతో బతుకమ్మగా పేర్చి పూజించి అనంతరం అమ్మవారికి నైవేద్యంగా నువ్వులు, పిండి వంటలు ప్రసాదంగా పెడతారు. కుటుంబ సమేతంగా సద్దుల బతుకమ్మను చిన్నారులు, మహిళలు ఊరి చివరన ఉన్న చెరువు వద్దకు తీసుకెళ్లి ఆటపాటలతో నృత్యాలు చేస్తూ అనంతరం బతుకమ్మలను చెరువలో నిమజ్జనం చేస్తారు. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సిఐ సాగర్ ఆధ్వర్యంలో ఎస్సై పవన్ భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే రెడ్యా నాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, ఎంపీపి గుగులోతు అరుణా రాంబాబు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## సేవాలాల్ సేన పట్టణ కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:



సేవాలాల్ సేన మహబూబాబాద్ పట్టణ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షులు గుగులోతు మంగీలాల్ నాయక్ సోమవారం ప్రకటించారు. అధ్యక్షునిగా పట్టణంలోని మంగళకాలనీకి చెందిన బోడా దిలీప్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:



ఈ నెల 1న జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం ( ఎ ే ద. ే వ ౦ మహాసభను నిర్వహించారు. దీనిలో భాగంగానే సోమవారం సంఘ నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండీ జబ్బార్, ఉపాధ్యక్షులుగా రాసమల్ల ఎప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా తెల్లబోయిన లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా బలరాం, కోశాధికారిగా పిన్నోజు చంద్రమౌళి, మిగతా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

డోర్నకల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:

మహిళలు పూవులను బతుకమ్మగా పేర్చి అందులో గౌరమ్మను పెట్టి భక్తి శ్రద్ధలతో సద్దుల బతుకమ్మను సోమవారం మున్సిపల్ కేంద్రంతో పాటు



మండలంలోని వివిధ గ్రామాలలో మహిళలు చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు గ్రామ సమీపంలో ఉన్న చెరువుల వద్దకు తీసుకెళ్లి చెరువు కట్టపై ఆటపాటలతో ఆనందం పంచుకొని తీసుకెళ్లిన బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు. అదేవిధంగా మండలంలోని బూర్గంపాడు గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని ముగింపు సందర్భంగా గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## దుర్గామాత మండపం వద్ద అన్నదానం

డోర్నకల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:

ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో గ్రామస్తులు ఎంతో వైభవంగా జరుపుకొని దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని బూర్గంపాడు గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నందిగామ ఉమావెంకట్‌రెడ్డి దంపతులు ఆర్థిక సాయంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బజ్జూరి ప్రమీల, ఉపసర్పంచ్ నీలం కృష్ణ, గ్రామస్తులు వంకాయలపాటి నారాయణ, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబురాలు

**నెల్లికుదురు,అక్టోబర్ 3,ప్రభాతవార్త**

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం సద్దుల బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ పండుగలో చివరి రోజైన 9వ రోజున మండలంలోని అయా గ్రామాల మహిళలు తంగేడు,గునుగు ఇలా పలు రకాల పూలతో అలంకరించిన బతుకమ్మ పేరి చ అయా గ్రామల చెరువులు,కాలువల కూడల్ల వద్ద ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఆద్వర్ యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్‌ల వద్ద మహిళలు వివిద రకాల బతుకమ్మ పాటలను పాడు చుండగా,అదే విదంగా మగవారు చిరుతల రామాయనం, బజనలు, నృతా ్యలు చేయుతూ బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేసి సద్దుల బతుకమ్మను ఆనందంగా నిర్వహించుకున్నారు.

**నర్సి ంహులపేటలో....**

నర్సి ంహులపేట : మండలంలోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్ బతుకమ్మ ఆడే ప్రదేశాల వద్ద అన్ని వసతులు కల్పించారు.

**పెద్దవంగరలో........**

పెద్దవంగర : పకృతిని దేవతామూర్తిగా భావించి తొమ్మిది రోజులు ఆరాధించడం బతుకమ్మ పండుగ ప్రత్యేకత.ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన సంబరాలు సోమవారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పట్టుగోమ్ముగా నిలిచిన బతుకమ్మ ఉత్స వాలతో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ ఘనంగా జరిగాయి.ప్రతి గ్రామంలోను పూలపండుగ సంబరాలు అంబరాన్ని తాకింది.తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఘట్‌లన్ని తంగేడు ,గునుగు ,కట్ల,బంతి పూలతో నిండిపోయాయి.ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన సంబరాలు సోమవారం సాయంత్రానికి సద్దుల బతుకమ్మతో ముగిశాయి. బతుకమ్మలో ఎంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య,జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మా యిలతో పాటు వివిధ గ్రామాల మహిళ సర్పంచ్‌లు,ఎంపటిసిలు ఆడబి డ్డలతో వారి వారి గ్రామాలలో అత్యంత సంతోషంగా ఆటలు పాటలు పడుతూ సంతోషంగా గడిపారు.తిరోక్క పూలతో అందంగా ముస్తాబు చేసిన బతుకమ్మలతో గ్రామల వీధులకు కొత్త శోభను చేకుర్చాయి.





## గ్రామాల అభివృద్దే సీఎం కేసీఆర్ లక్ష్యం

**పెద్దవంగర,అక్టోబర్ 03,ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్దే సీఎం కేసీఆర్ లక్ష్యమని జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మాయిసుధీర్‌బాబు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో గ్రామపంచాయితీ కార్యలయం ముందు జడ్పీటిసి నిధుల నుండి హైమాక్స్ హెడ్ లైట్ లైటింగ్ సిస్టం ఇంచార్జి సర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్‌తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహాకారంతో గ్రామల్లోని సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు.గ్రామంలో కరెంట్ సమస్యలు,రోడ్డు,వీధి దీపాలు ఏర్పాటు చేసుకుని అధికారుల సమాకారంతో సమస్యలను పరిష్కరించుకొని గ్రామ అభివృద్దిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్,ఎంపిటిసి సాయిని ఝాన్సీ రవి,నాయకులు మల్లికార్జునచారి,ఉప సర్పంచ్ సంధ్యయాకన్న,కుమారస్వామి,బోల్లు ఊషయ్య,సుభాష్,వెంకటేశ్వర్లు,మల్లేష్,నవీన్,శోభన్,శ్రీనివాస్ పాల్గోన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శా

**పెద్దవంగర,అక్టోబర్ 03,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పోచారం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బానోతు రమేష్ తల్లి బానోతు జిజా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మరణించగా ఆమె పార్థివదేహానికి తెరాస మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, తెరాస నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి వారు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నా ప్రతీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యాక్షుడు ,పిఎసిఎస్ డైరెక్టర్ బానోతు వెంకన్న నాయక్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్,మండల కోఆప్షన్ ముజీబుద్దిన్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కుకట్ల వీరన్న,నాయకులు నూనవత్ బాలు నాయక్,ముత్యం అంజనేయులు, రమేష్,యాకన్న,శ్రీనివాస్,శ్రీశైలం తదితరులు ఉన్నారు.



## దుర్గామాత మండపంలో ఘనంగా చండీహోమం

**పాలకుర్తి, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని శాంతినగర్ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత దేవి మండపంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా సోమవారం వేదపండితులు సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన మహా చండీహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ చండీ హోమంలో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. 8వ రోజు అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్య్ర కమంలో క్రాంతియూత్ సభ్యు లు బండి కిరణ్, కమ్మగాని సుధాకర్, బండి యాకన్న, బండి మధు, బెల్లీ దిలీప్, కమ్మగాని శ్రావణ్, అనుముల నరేష్, గజ్జెల్లి వెంకన్న, సలేంద్ర సోమన్న, చిలువేరి గణేష్, చిట్యాలరాజు, కమ్మ గాని భాను, గజ్జి సంతో ష్‌కుమార్, చిట్యాల మధు పాల్గొన్నారు.



## కేసిరెడ్డిపల్లిలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**బచ్చన్నపేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పరందామయ్య కుమారుడు వికాస్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్స వాల సందర్భంగా దేవి విగ్రహాన్ని బేజాడి బీరప్ప జనగామ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బహుకరించగా గతనెల 25 ప్రతిష్టాపన జరుగగా తొమ్మిద ొవరోజైన సోమవారం అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు, రాష్ట్రనాయకులు బేజాడి బీరప్ప అమ్మవారి ప్రత్యేకపూజల్లో పాల్గొని నూతన వస్త్రాలు సమర్పించి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజాక్రతువులను నిర్వహించారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండల బీజేపీ అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి, కేసిరెడ్డిపల్లి బూత్ ఉపాధ్యక్షులు రాజు, కొడ్వటూరు బూత్ అధ్యక్షులు జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శ

**నెల్లికుదురు,అక్టోబర్ 3,ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన బిజేపి ఓబిసిసెల్ మండల అధ్యక్షులు బొమ్మరాతి నాగయ్య సతీమణి శైలజ మృతిచెందటంతో సోమవారం బిజేపి నాయకులు మృతురాల భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళ్ళర్పించి ,కు టుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్య క్షులు వద్దిరాజు రామ చంద్రం రావు,కిసాన్‌మోర్చా జిల్లా అధ్య క్షులు బీరవెళ్ళి సురే ందం రెడ్డి ,కిసాన్‌మోర్చా మండల అధ్య క్షులు కొత్త సమ్మిరెడ్డి,ఓబిసి సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి,జిల్లా ఉపాధ్యక్షులు నలా ్లని పాపారావు, కల్లుగీతసెల్ రాములు,బండారు సారంగం,కొత్త మల్లారెడ్డి, రాకేష్‌రెడ్డి, బాను ప్రసాద్,రాజు,కొత్తరామచందర్‌రెడ్డి,గొట్టిముక్కుల రామిరెడ్డి,లక్కాకుల కిషన్,ఆకుల వెంకటేశ్వర్లు,కుమార్ పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయం శుద్ధి చేసిన ఆలయ పాలకవర్గం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీభ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి ఆలయానికి మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు అపవిత్రం చేశాడని మల్లన్న ఆలయాన్ని శుద్ధి చేసి స్వామివారి చిత్రపటానికి పాలతో ఆలయ పాలకవర్గం శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.... ఆదివారం మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు ఆలయాన్ని అపపవిత్రం చేశారని సోమవారం ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఆలయం ముందు శుద్ధి చేసి మల్లిఖార్జున స్వామి చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. మాజీ ఎమ్మెల్యే రమణ రావు ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి కొరకు మల్లిఖార్జున స్వామి దేవాలయం ముందు ప్రమాణం చేస్తా అని మల్లిఖార్జున స్వామి చిత్రపటంకు పదే పదే దీని మీద ప్రమాణం చేయడాన్ని మేము ఆలయ పాలకవర్గం, భక్తులందరం తీవ్రంగా ఖండిస్తున్నామని, భేషరతుగా విజయ రమణ రావు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ ఉనికి కోసం దేవుడి మీద ప్రమాణం ఏంటి ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని ప్రమాణాలు ఇమనలు కాదని నిన్ను రెండు సార్లు ఒడగొట్టి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డిని ప్రజలు ఎందుకు గెలిపించారో అర్థం కావడం లేదా...? నీకు పెద్దపల్లి అభివృద్ధి ఎమ్మెల్యే దాసరితోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ధర్మకర్తలు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, దాసరి రాజన్న, చింతం వెంకటస్వామి, కర్రె కుమారస్వామి, మూడెత్తుల శ్రీనివాస్, రౌతు స్వర్ణలత జలపతి, నాయకులు చింతం మొగిళి, రాచర్ల కుమార్, మార్క రవి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మకు వీడ్కోలు

## గ్రామగ్రామాన సద్దుల బతుకమ్మ సందడి

## ముగిసిన పూల జాతర

గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త



తెలంగాణ సాంప్రదాయ పండుగల్లో ప్రధానమైన బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. తొమ్మిది రోజుల పాటు రోజుకో పేరుతో బతుకమ్మ వేడుకలు నిర్వహించి చివరి రోజైన సద్దుల బతుకమ్మ ఉత్సవాలను సోమవారం మండలంలో కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామగ్రామాన సద్దుల బతుకమ్మ సందడి కొనసాగింది. అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయగా డిజె పాటలు, విద్యుత్ దీపాల జిలుగుల మధ్య ఆటపాటలతో బతుకమ్మను కొలుచుకొని చెరువులు, కాలువలు, వాగుల్లో నిమజ్జనం చేసారు. గూడూరు మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకకు గ్రామపంచాయితి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేసారు. పట్టణ సమీపంలోని పాకాల వాగు వద్ద ప్రతి సంవత్సరం నిర్వహించిన విధంగానే ఈ సారి కూడా సద్దుల బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. సర్పంచ్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకను ప్రారంభించగా పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో తరలి వచ్చిన మహిళలతో ఘాట్ ప్రాంతమంతా కిటకిటలాడిపోయింది. ఉత్సవాల ప్రారంభ సూచకంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, అధికారులతో కలిసి బతుకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసారు. డిజె సౌండ్ ్స మధ్య బతుకమ్మ పాటలకు అనుగుణంగా మహిళలు నృత్యాలు చేసారు. ఉయ్యాల పాటలతో హోరెత్తించారు. ఇదిలా ఉండగా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో అక్కడి సర్పంచ్ పూనెం యాకయ్య, ఎంపిటిసి సరితల ఆధ్వర్యంలో





బతుకమ్మ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈవేడుకలో అధికారులు కూడా పాల్గొన్నారు.

## అమెరికా అంతర్జాతీయ సభలో గూడూరు గళం

గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త

అమెరికాలోని ప్రతిష్టాత్మక ప్రిన స్టన్ విశ్వవిద్యాలయంలో జరిగే అంతరా ్జతీయ సదస్సులో పాల్గొనే అవకాశం గూడూరు మండలంలోని దుబ్బగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ దారావత్ మోహన్‌కు దక్కింది. దేశ విదేశాల నుండి తరలివచ్చే పలువురు ప్రముఖులు పాల్గొనే ఈ సభలో భారతదేశం పక్షాన మోహన్‌కు అవకాశం లభించింది. దుబ్బగూడెం గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసి సభ్యుడు దారావత్ తేజ్య కుమారుడైన మోహన్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో ఆంగ్ల ఆచార్యుడిగా పని చేస్తున్నారు. అమెరికాలోని ప్రిన్సన్ విశ్వవిద్యాలయంలో ఈనెల 5 నుండి మూడు రోజుల పాటు జరగనున్న అంతర్జాతీయ సదస్సులో ' ట్రబులింగ్ టైమ్ ్స సౌత్‌ఏషియా అండ్ ద పోస్ట్ కలోనియల్ అనే అంశంపై డాక్టర్ మోహన్ ప్రసంగించనున్నారు. భారతదేశం నుండి ఏకైక ప్రతినిధిగా మోహన్‌కు అవకాశం దక్కడం పట్ల ఇనిస్టిట్యూట్ విద్యార్థులు, మిత్రులు, గూడూరు మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనేక పరిశోధనల నిమిత్తం గతంలో మోహన్ అమెరికాలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశోధన పత్రాలు సమర్పించారు. ఇంగ్లాండ్, జర్మనీ, స్పెయిన్, ఫ్రాన్స్ దేశాలలో జరిగిన వివిధ అంతర్జాతీయ సదసు ్సలలో పాల్గొని వివిధ అంశాలమీద ప్రసంగించారు.



## నర్సింహులగూడెం హెచ్‌ఎంకు అవార్డు

కేసముద్రం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని పెనుగొండ శివారు నర్సింహులగూడెం పాఠశాల హెచ్‌ఎం శ్రీ కొడిపాక రమేష్ ప్రతిష్టాత్మక ఐటాప్-2022 అవార్డును అందుకున్నారు. దేశ వ్యాప్తంగా ఆదర్శవంతమైన విద్యాబోధనపై ఉపాధ్యాయులు చేసి పంపిన వీడియోల ద్వారా ఆదర్శవంతమైన భోధన చేస్తున్న ఉపాధ్యాయులను 150 మందిని ఎంపిక చేయగా అందులో కేసముద్రం మండలం నుండి హెచ్‌ఎం రమేష్ కూడా ఉన్నారు. లోకాస్ట్-నోకాస్ట్ విధానంలో విద్యారు ్థలకు సులువుగా ఆంగ్ల పదాలను నేర్పిస్తున్నందుకు రమేష్ బెస్ట్ ఇడిఎల్ టీచింగ్ ఇన్ ఇంగ్లీష్ అవార్డ్-2022ను అక్టోబర్ 2న తూర్పుగోదావరి జిల్లా రాంచంద్రాపురంలోని రాజారత ్న కిట ్స ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణరాష్ట్ర మాజీ బిసి కమీషన్ చైర్మన్ బిఎస్ రాములు, ఎపి విద్యాశాఖ మౌళిక వసతుల డైరెక్టర్ టిఎస్ సుజాత, ఐటాప్ కమిటీ చైర్మన్ డాక్టర్ అంకం, పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్‌ల చేతుల మీదుగా అందుకున్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

కేసముద్రం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ కోలాటం ఆటలతో చిన్నపెద్ద తేడా లేకుండా సంతోషంగా ఆడపడుచులు బతుకమ్మలతో తరలివెళ్లి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లబోయిన సారయ్య మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా బతుకమ్మ పండుగను ఆడపడుచులు అంగరంగ వైభవంగా జరుపుకొని పాడిపంటలు చల్లంగా ఉండాలని వేడుకున్నారన్నారు. ఈ వేడుకల్లో ఎంపిటిసి కందల కృష్ణమూర్తి, యాకరాజ్యం, మధు, వీరన్న, మంచాల శంకర్ పాల్గొన్నారు.






## ఊరు వాడా వైభవంగా బతుకమ్మ.... బతుకమ్మా... ఉయ్యాలో....

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలో సద్దుల బతుకమ్మ పండుగ అత్యంత వైభవంగా జరిగింది. మల్యాల మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన బతుకమ్మ





ఘాట్‌లో రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించగా పూల పండుగ సందర్భంగా బతుకమ్మ ఆడిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘాట్ వద్ద బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటలు పాడి భక్తిశ్రద్ధలతో ఆనందోత్సహాల మధ్య బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అంతకుముందు గ్రామంలో వాడవాడలా రంగ రంగ వైభవంగా బతుకమ్మలను నెత్తిన పెట్టుకుని మహిళలు, యువతులు ఊరేగింపులతో పాటలతో నృత్యాలతో ఊరేగింపుగా తరలివచ్చి పండుగను కన్నల పండుగా నిర్వహించారు. మండల వివిధ గ్రామాల్లో కూడా బతుకమ్మ సంబరాలను వైభవంగా జరుపుకున్నారు. అనంతరం తాము తెచ్చుకున్న తీపి పదార్థాలతో ఒకరికి ఒకరు అందించుకుని శుభాకాంక్షలు తెలుపుకుని, తమ ఆత్మీయ బంధాన్ని మరింత బలంగా పెరగాలని ఆశీస్తూ సంతోషాలతో పాలుపంచుకున్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంతో పాటు అన్ని గ్రామాలలో



సోమవారం ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను నిర్వహించారు. బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటలు పాడి భక్తిశ్రద్ధలతో ఆనందోత్సహాల మధ్య బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అంతకుముందు గ్రామంలో వాడవాడలా రంగ రంగ వైభవంగా బతుకమ్మలను నెత్తిన పెట్టుకుని మహిళలు, యువతులు ఊరేగింపులతో పాటలతో నృత్యాలతో ఊరేగింపుగా తరలివచ్చి పండుగను కన్నల పండుగా నిర్వహించారు. మండల వివిధ గ్రామాల్లో కూడా బతుకమ్మ సంబరాలను వైభవంగా జరుపుకున్నారు. అనంతరం తాము తెచ్చుకున్న తీపి పదార్థాలతో ఒకరికి ఒకరు అందించుకుని శుభాకాంక్షలు తెలుపుకుని, తమ ఆత్మీయ బంధాన్ని మరింత బలంగా పెరగాలని ఆశీస్తూ సంతోషాలతో పాలుపంచుకున్నారు.

## పండుగ పూట విషాదం...

**-చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి**

**- శోకసంద్రంలో కుటుంబీకులు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన తంగళపల్లి మండలంలోని మండపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన యాస రాయనర్సు(55) అనే వ్యక్తి సోమవారం మధ్యాహ్నం చేపల వేటకు వెళ్లి తిమ్మలకుంట చెరువులో ప్రమాదవశాత్తూ గల్లంతయి మృతిచెందాడు. ఆయన మృతితో పండుగ పూట గ్రామంలో విషాదం నెలకొంది. మృతునికి భార్య విజయ, ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఈ నిరుపేద మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# తొమ్మిది రోజుల పూల పండుగ ముగింపు

- భక్తి శ్రద్ధలతో గంగమ్మ ఒడికి సద్దుల బతుకమ్మను పేర్చిన మహిళలు
- బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ మాలోత్ కవిత
- మానుకోట జిల్లాలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:** గత నెల 25న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన పూలపండుగ తొమ్మిది రో జుల పాటు మహిళలు చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు రోజుకో విధంగా బతుకమ్మ వేడుకలను ఆయా ప్రాంతాలలో భక్తి శ్రద్ధల నడుమ సాయంకాలం వేళలో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం సద్దుల బతుకమ్మ ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవితతో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మతో ఎన్టీఆర్ స్టేడియంలో అధికారికంగా నిర్వహించే వేడుకల్లో పాల్గొని సమీపంలో ఉన్న నిజాం చెరువులో బతుకమ్మలను మహిళలు గంగమ్మ ఒడికి చేర్చారు. అంతేకాకుండా బంధం చెరువు వద్ద పెద్ద సంఖ్యలో



మహిళలు బతుకమ్మలతో ఆడిపాడి భక్తిని చాటుకున్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మున్సిపాలిటీ, రెవెనూ ్య, పోలీసు, ఇతర శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలతో పాటు బతుకమ్మ వేడుకలుజరిగే ప్రాంతంలో మహిళలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఏర్పాట్లు చేయడంతో ప్రశాంతంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ముగిశాయి. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినధుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల చెరువు కట్టలపై బతుకమ్మలతో మహిళలు చేరుకొని ఒక్కొక్క పూవేసి చందమామ ఒక్క జాము ఆయే చందమామ.. అంటూ ఆటపాటలతో చెరువులో నిమజ్జనం చేసి సాగనంపారు.

## ములుగులో తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ

- ఘనంగా జరుపుకున్న జిల్లా మహిళలు - జగ్గన్నపేట లో సీతక్క బతుకమ్మ ఆట





**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగను చివరి రోజున సోమవారం అత్యంత వైభవోపేతంగా జరుపుకున్నారు. ములుగు పట్టణంలోని తొపుకుంట వద్ద ములుగు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ములుగు పట్టణానికి చెందిన మహిళలు, పిల్లా పాపలతో కలిసి నూతన వస్త్రాలు ధరించి అభరణాలు ధరించి బ్రతుకమ్మను చేతపట్టుకొని తొపుకుంట వద్దకు చేరుకొని పాటలు పాడుతూ బ్రతుకమ్మను కొలిచారు. అనంతరం పూల బతుకమ్మను కుంటలోని నీటిలో వేశారు. బ్రతుకమ్మ ఆడేందుకు వచ్చిన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పంచాయతీ సర్పంచ్, అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా ములుగు జిల్లాలో వివిధ మండలాలకు చెందిన మహిళలు, పిల్లలు బ్రతుకమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో ఆడుకున్నారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాలలో ఆయా గ్రామాల సర్పంచు మహిళలకు సకల సౌకర్యాలు కల్పించారు. కాగా ప్రపంచ ప్రసిద్ధి చెంది, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం వద్ద మహిళలు బ్రతుకమ్మ పండుగ సద్దుల బ్రతుకమ్మను ఆడుకున్నారు. కాగా ములుగు ఎమ్మెల్యే సీతక్క జగ్గన్నపేటలో బ్రతుకమ్మ ఆడి ములుగులో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి ఇంట్లో జరిగిన సద్దుల బ్రతుకమ్మ వేడుకలకు హాజరై బతుకమ్మ ఆడారు.

# సంబురంగా సద్దుల బతుకమ్మ

- వైభవంగా పూలపండగ - ఆడిపాడిన మహిళలు.. యువతులు.. చిన్నారులు
- ఉయ్యాలపాటలతో మార్మోగిన ఊరువాడ



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** గుసగుసలాడిన గునుగుపూలు.. పరిమళాలు వెదజల్లిన తంగేడుపూలు.. హోయలొలికిన సీతమ్మ జడలు.. ఘుమఘుమలాడిన గుమ్మడిపూలు... పదనిసలు పలికిన అల్లిపూలు... ఆడపడుచుల పెదాలపై నాట్యమాడిన తీరొక్కపూలు... తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు.. సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనాలు.. డీజేసౌండ్స్.. కోలాటాలు.. సాంస్కృతిక ప్రదర్శనలు.. తెలంగాణ మట్టి సువాసనలు.. తరతరాల ఆనవాయితీ.. వెరసి సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఊరూ వాడా.. పల్లెపట్నం బతుకమ్మ ఆటపాటలతో పులకించాయి. ఆడపడుచుల ఆనందాలకు పరవశించిపోయాయి. జనగామ జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని బతుకమ్మ కుంటలో మహిళలు బతుకమ ్మ ఆడేందుకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పర్యవేక్షణలో అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. అలాగే జిల్లాకేంద్రంలోని ప్రధాన కాలనీలలో ఏర్పాట్లను చేపట్టారు.డీసీపీ సీతారాం ఆదేశాల మేరకు ఏసీపీ కొత్తదేవేందర్, సీఐ ఎడబోయిన శ్రీనివాస్ పర్యవేక్షణలో పోలీస్‌బందోబస్తు ఏర్పాటుచేశారు. బతుకమ్మ కుంటలో జరిగిన బతుకమ్మ వేడుకలకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. బతుకమ్మకుంట తదితర ప్రాంతాల్లో ఆటపాటల్లో మునిగితేలిన మహిళలు ఆ తరువాత సమీపంలోని జలవనరుల వరకు ఊరేగింపుగా వెళ్లి నీటిలో నిమజ్జనం చేశారు. అనంతరం ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పోయిరా బతుకమ్మ.. మళ్లీ రావమ్మా అంటూ సాగనంపారు.







## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి

**పర్వతగిరి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** పర్వతగిరి మండల కేంద్రంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్న క్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి యేడు ఇలానే వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మన పండుగలకు ప్రత్యేకత సంతరించుకుంటుందని ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లతో భారీ ఖర్చు చేసి పూర్తి ఏర్పాట్లు చేస్తుందన్నారు.

## నేషనల్ డాన్స్ మ్యూజిక్ ఛాంపియన్‌కు ఎంపికైన చిన్నారులు



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:** వచ్చే నెల 5న మలేషియాలో జరిగే అంతర్జాతీయ డాన్స్ కాంపిటీషన్‌లో మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన చిన్నారులు ఎంపికయ్యారు. అందుకు సోమవారం జిల్లా కేంద్రంలోని తాండవ కృష్ణ నృత్యాలయం సంస్థ సభ్యులు చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ ఉదయ శ్రీ మాట్లాడుతూ తెలంగాణ కల్చరల్ ఫైనాన్స్ అసోసియేషన్, కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ ఫెడరేషన్ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ నేషనల్ డ్యాన్స్, మ్యూజిక్ ఛాంపియన్ షిప్‌లో తాండవ కృష్ణ నృత్యాలయం 7 బహుమతులను గెలుచుకోవడం జరిగింది. అనంతరం అంతర్జాతీయ డాన్స్ కాంపిటీషన్‌లో ఈ చిన్నారులు పోటీల్లో పాల్గొననున్నారు. నాట్య కళారంగంపై మక్కువ కలిగి ఉన్న చిన్నారులను పలువురు ప్రముఖులు అభినందించారు.

## సింగరేణి సంస్థను అగ్ర స్థానంలో నిలపాలి



**భూపాలపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంతంలోని ఏకైక సింగరేణి సంస్థను ఉద్యోగులు అగ్ర స్థానంలో నిలపాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్ విడుదల చేసిన కరపత్రాలను సోమవారం జీఎం కార్యాలయంలో జీఎంతో పాటు ఇతర అధికారులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2021-22 ఆర్థిక సంవత్సరంలో 1,227 కోట్ల లాభాలను ఆరి ్జంచగా కార్మికులకు 30 శాతం రూ. 368 కోట్లను విడుదల చేసి అందజేయటం జరిగిందని అన్నారు. సింగరేణి సంస్థ లాభాలను ఆర్జించటం కోసం సంస్థలో పని చేస్తున్న ప్రతి ఒక్కరు పని చేసి సంస్థ మనుగడకు శ్రీకారం చుట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, ఏజిఎం రామలింగం, జోతి, డిజిఎం రమేష్‌బాబు, అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, ఏరియా సర్వే అధికారి రాజగోపాల్, ఏస్టేట్ అధికారి కుమారస్వామి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

## రావణాసుర వధ పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ

**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** ములుగు పట్టణంలో దసరా పండుగను పురస్కరించుకొని ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే రావణాసుర వధ వాల్ పోస్టర్‌ను ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. గత 18 సంవత్సరాలుగా ఈ ఉత్సవాన్ని ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. అక్టోబర్ 5 వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10.30 వరకు దసరా ఉత్సవాలు నిర్వహించబడతాయని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గండ్రకోట కుమార్, డా. సుతారి సతీష్, పాడియా చంటి, రాసమల్ల శివాజీ, మహారాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.